



ట్యాంకర్ల వద్ద నీళ్లు పట్టుకుంటున్న పీలేరు ప్రజలు

వైభవంగా సీతారాముల కల్యాణం

● తిరుచ్చిపై ఉత్సవమూర్తుల నగరోత్సవం



తిరుచ్చిపై సీతారామ లక్ష్మణుల నగరోత్సవం

వాల్మీకిపురం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పట్టణంలోని పట్టాభిరామాలయంలో శుక్రవారం టీటీడీ ఆధ్వర్యంలో పునర్వసు సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ, ఆలయంలోని మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాల సేవలతో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం నూతన వధూవరులైన సీతారాములకు ప్రత్యేకాలంకరణలు గావించి మామిడి తోరణాలు, పుష్పాలంకరణలతో ఆలయ మండపంలో ఏర్పాటు చేసిన కల్యాణ వేదికపై ఆశీనులు గావించారు. మంగళవాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణలు, విశేష భక్తజనం నడుమ సీతారాముల కల్యాణం కమనీయంగా సాగింది. అనంతరం హోమాది కార్యక్రమాలు, పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం తిరుచ్చిపై సీతాలక్ష్మణ సమేత పట్టాభి రాములను విశేషాలంకరణలు చేసి పురవీధుల్లో నగరోత్సవం నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న దంపతులకు, భక్తులకు టీటీడీ వస్త్రం, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు కృష్ణరాజుభట్టర్, ధనుష్, భాషికాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

● రాజంపేట సబ్‌జైలు సూపరింటెండెంట్ మల్‌రెడ్డి

రాజంపేటటౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రాజంపేట సబ్ జైలులో ఖైదీలకు సూపరింటెండెంట్ మల్‌రెడ్డి ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యులు డాక్టర్ వికాస్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సౌజన్యలతో పాటు టీబీ సూపర్‌వైజర్ జయప్రకాష్, జగన్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి లక్షణాలపై అనుమానం వస్తే వెంటనే ఎవరిని సంప్రదించాలో అవగాహన కల్పించారు. ఖైదీలకు 2 వారాలు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం రావడం, ఆకలి లేకుండా పోవడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, అలసట, చెమటలు పట్టడం తదితర లక్షణాలు క్షయవ్యాధిని సూచిస్తాయన్నారు. వీటిలో ఏ ఒక్క లక్షణమైనా ఉంటే వెంటనే జైలు వైద్యాధికారి దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వారికి వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గల్ల పరీక్ష, ఎక్స్‌రే తీయిస్తామన్నారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ అయితే వారికి వైద్యం నిర్వహించి ఆరు నెలల పాటు మందులు ఉచితంగా అందజేస్తామన్నారు.

తీరని దాహం!



నీటితో నిండి ఉన్న కొత్తపల్లె సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు

● చెంతనే సంవృద్ధిగా జలం..
● పాలకులు, అధికారులకు కరువైన దూరదృష్టి
● నిరుపయోగంగా సురక్షిత తాగునీటి పథకం
● సగటున వారానికోసారి నీటి సరఫరా
● అల్లాడుతున్న పీలేరు ప్రజలు

పీలేరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో దినదినాభివృద్ధి చెందుతున్న మేజర్ గ్రామాల్లో ఒకటిగా ఉండిన పీలేరు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 2006లో అప్పటి ప్రభుత్వం సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు రూపకల్పన చేసింది. పీలేరు పట్టణానికి ఆనుకుని ఉన్న కొత్తపల్లె చెరువును సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుగా మలచి, దాని సమీపంలో ప్రవహిస్తున్న పింఛా నది నుంచి కాలువల ద్వారా అందులో నీటిని నింపి, ఫిల్టర్ బెడ్లు, ట్యాంకుల ద్వారా నీటిని శుద్ధి చేసి పట్టణంలో ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్నది ఆ పథకం లక్ష్యం. దాని కోసం అప్పట్లో రూ.4 కోట్లు వెచ్చించి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నిర్మించారు. అయితే పింఛా నది నుంచి కాలువల నిర్మాణాన్ని పట్టించుకోకపోవడంతో దాదాపు దశాబ్దకాలం పాటు ఆ ట్యాంకు నిరుపయోగంగా మారింది. 2009లో పీలేరు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి 2011లో ముఖ్యమంత్రి కావడంతో పీలేరు మండలం బాలంవారిపల్లె వద్దనున్న గార్గేయ ప్రాజెక్టు నుంచి పైపులైన్ల ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు నీటిని సరఫరా చేసేందుకు ం రా.10 కోట్లతోపైపులైన్లు వేయించారు. ఆ పనులు కూడా 2012 నుంచి 2019 వరకు కొనసాగి 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో నీరు అందుబాటులోకి వచ్చింది. అది కూడా ముచ్చటగా మూడేళ్లు కొనసాగి ఆ తరువాత నీరు నిలిచిపోయింది. గార్గేయ ప్రాజెక్టు వద్ద నీటి పంపింగ్ ఆగిపోవడం, ఫిల్టర్ బెడ్లు మరమ్మతులకు గురి కావడంతో పట్టణానికి నీటి సరఫరా ఆగిపోయింది. అప్పటి నుంచి సమ్మర్ స్టోరేజ్ గురించి పట్టించుకున్న నాథుడే లేడు.

10 రోజుల్లో పూర్తి చేస్తాం

సమ్మర్ స్టోరేజ్ ఫిల్టర్ బెడ్ పనులను 10 రోజుల్లో పూర్తి చేస్తాం. ఇసుక లభ్యత లేనందున పనులు ఆలస్యమయ్యాయి. అయితే బాపట్ల నుంచి ఇసుకను తెప్పించి బెడ్లను నింపుతున్నాం. ఆ పనులు పూర్తయిన వెంటనే నీటి పంపింగ్ ప్రారంభించి ప్రజలకు నీరు అందిస్తాం.

- ఇరగన్న,
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ, పీలేరు

కూటమి ప్రభుత్వం రాకతో చిగురించిన ఆశలు

గార్గేయ ప్రాజెక్టు నుంచి పైపులైను పనులపై మొదటి నుంచి శ్రద్ధ వహించిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో ఆ పనులు సత్వర పూర్తికి కృషి చేశారు. ఆ తరువాత ప్రతిపక్షంలో ఉండడం, ఆ పనులు తాత్కాలికంగా ఆగిపోవడం తెలిసిన ఆయన 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఆ పనులపై మరోమారు దృష్టి సారించారు. నీటిని శుద్ధి చేసే ఫిల్టర్ బెడ్లలో ఉపయోగించాల్సిన ఇసుకను ప్రకాశం జిల్లా చీరాల నుంచి తెప్పించేందుకు రూ.13 లక్షల నిధులు కూడా మంజూరు చేయించారు. ఆ పనులను పర్యవేక్షించాల్సిన గ్రామీణ నీటి సరఫరా అధికారులు, వెంట పడాల్సిన గ్రామ పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఆ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం సమ్మర్ స్టోరేజ్ వద్దనున్న నీటి రిజర్వాయర్‌కు కేవలం రెండు బోర్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తూ పట్టణంలోని సగభాగానికి నీరు సరఫరా చేస్తున్నారు. పీలేరు పట్టణ పరిధిలోని కల్లుకాలువ వీధి, శ్రీనాథపురం, హరినాథపురం, రాజీవ్‌నగర్ కాలనీ, ఆర్టీసీ నల్లగుట్ట, ఆర్‌అండ్‌బీ ట్యాంకు, చిత్తూరు రోడ్డు, పద్మావతి నగర్ ప్రాంతాలకు ఈ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న స్టార్టర్స్ రూము, ఫిల్టర్లు

చెంతనే సంవృద్ధిగా జలం ఉన్నా పాలకులు, అధికారుల దూరదృష్టితో పీలేరు పట్టణ ప్రజల దాహార్తి తీరడం లేదు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరా పథకం అందించాలనుకున్నా ఏళ్లు గడుస్తున్నా బాలారిష్టాలు దాటడం లేదు. పాలకులు, అధికారులకు దూరదృష్టి లోపించడంతో ఆ పథకం ద్వారా నీటి సరఫరా జరగకపోగా దాని కోసం వెచ్చించిన కోట్లాది రూపాయలు ఇసుకలో పోసిన నీళ్లయ్యాయి. తద్వారా ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. గ్రామ పంచాయతీ నీటి కొళాయిల ద్వారా పట్టణంలో సగటున వారానికొకసారి నీటి సరఫరా అవుతుండడంతో ప్రజలు ప్రైవేటు నీటి ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో స్నానానికి సైతం నీరు లేని దుస్థితి నెలకొంది.

వారానికోసారి నీటి సరఫరా

జూన్ మాసం ముగుస్తున్నా వేసవి కొనసాగింపుగా సాగుతున్న ఎండల కారణంగా పీలేరు గ్రామ పంచాయతీ బోర్లలో నీరు అడుగంటిపోవడంతో పట్టణంలో ప్రజలకు వారం, పది రోజులకోసారి నీటిని సరఫరా చేస్తున్నారు. పీలేరు పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సగటున వారానికోసారి నీటి సరఫరా జరుగుతుండగా నెహ్రూబజారు, బండ్లవంక, గాంధీరోడ్డు, పట్టణ శివార్లలోని మోడల్ కాలనీ, రైల్వేస్టేషన్, శంకరాపురం ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. కరెంటు సరఫరా లోపం, మోటార్లు మొరాయించినప్పుడు వారం రోజులు కాస్తా పది, పన్నెండు రోజులు కూడా పడుతున్నాయి. గార్గేయ ప్రాజెక్టు నీరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ద్వారా అందుబాటులోకి వస్తే పట్టణంలో సగటున మూడు రోజులకోసారి నీటిని అందించవచ్చని పలువురు సీనియర్ వాటర్‌మెన్లు ధైర్యం వ్యక్తం చేస్తున్నారు.

బిందె రూ.5, ట్యాంకరు రూ.700లు

గ్రామ పంచాయతీ ద్వారా సరిపడా నీరు లభ్యం కాకపోవడంతో ప్రజలు ప్రైవేటు నీటి ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ట్యాంకర్ల వద్ద బిందె రూ.5లు, ట్యాంకరు రూ.700లు నుంచి రూ.900లు దాకా కొనుగోలు చేస్తున్నారు. ప్లాస్టిక్ డ్రమ్ము రూ.100లు, చిన్న డ్రమ్ము రూ.50లతో ప్రజలు నీటిని కొంటున్నారు. పండుగ సమయాల్లో వీటి ధరలు మరింత పెరుగుతున్నాయి.

సచివాలయ ఉద్యోగులకు బదిలీ

● జాబితాలో 945 మంది
● నేటి నుంచి కౌన్సెలింగ్ పక్రియ

కడప రూరల్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయాలలో పనిచేస్తున్న ఆయా శాఖలకు సంబంధించి 945 మంది ఉద్యోగులకు బదిలీలు చేపడుతున్నారు. ఈ మేరకు జిల్లా పంచాయతీశాఖ పరిధిలో గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న గ్రేడ్ 5, 6 సెక్రటరీలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్‌శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఏఈలకు శనివారం నుంచి బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. ఇందులో జిల్లాలోని సచివాలయాలలో పనిచేస్తున్న గ్రేడ్-5 సెక్రటరీలు 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసినవారు 138 మందితో పాటు రిక్వెస్ట్ బదిలీలకు 74 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. అలాగే గ్రేడ్-6 సెక్రటరీలకు సంబంధించి ఒకే చోట 5 సంవత్సరాలు పూర్తి చేసిన వారు 280 మందితో పాటు రిక్వెస్ట్ బదిలీలకు 67 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి కూడా జేసీ ఆధ్వర్యంలోనే డీపీఆర్‌సీలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నారు. కాగా.. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలోని గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఏఈలకు శనివారం కడప నగరంలోని పీఆర్ ఎస్ఈ కార్యాలయంలో బదిలీలకు సంబంధించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ జీవీ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒకే చోట 5 సంవత్సరాలు పూర్తిచేసిన వారు 386 మంది బదిలీల జాబితాలోకి వస్తున్నారన్నారు. వీరితో పాటు రిక్వెస్ట్ బదిలీలు కూడా చేపడతామన్నారు.

ఆరు నెలలుగా కోమాలోనే..

● రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు మృతి



వివరాలు 7లో

కీచక ఉపాధ్యాయుడు సస్పెన్షన్

7

బీటెక్ ఫైనల్ సెమిస్టర్ ఫలితాలు విడుదల

7



లక్ష్యాల సాధనకు చురుగ్గా పనిచేయండి

● గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్

రాయచోటి(కలెక్టరేట్), జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర విజన్-2047 పకడ్బందీ అమలులో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సచివాలయ సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా సుపరిపాలన తొలిఅడుగు, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌పై ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సీపీవో డీఆర్డీఏ పీడీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌లో భాగంగా నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్‌లో ప్రభుత్వం నిర్దేశించుకుని జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. డేటా మేనేజ్మెంట్, డేటా అనాలసిస్‌లో సచివాలయ సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు సాధించేందుకు తపనతో పనిచేయాలని, ఇక నుంచి నియోజకవర్గ యూనిట్లే కీలకం కానున్నాయన్నారు. ప్రధానంగా పేదరికం లేని సమాజం, ఉద్యోగాల కల్పన, నైపుణ్యం- మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి రవాణా సదుపాయాలు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్‌టెక్ విభాగాలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దేశించారని, ఈ దిశలో పయనించేందుకు ఎంపిక చేసిన సచివాలయ సిబ్బంది అత్యంత చురుగ్గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈవీఎం గోడౌన్‌లపై నిఘా ఉండాలి

జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్‌ల వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా రాయచోటి పట్టణం మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎం గోడామును గురువారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోడాము లోపు భద్రపర్చిన ఆయా ఈవీఎం యంత్రాలు, బీయూలు, సీయూలు, వీవీ ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అనంతరం వివిధ అంశాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూదన్‌రావు, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ నరసింహకుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి

● డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ

కలికిరి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలో పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓలు) ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ ఆదేశించారు. ఇప్పటికే పురుషులతో రైతు ఉత్పత్తిదార్ల సంఘాలు ఏర్పాటయ్యాయని, వాటికి దీటుగా మహిళా రైతులతో కూడా సంఘాలు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. గ్రామ సంఘాల్లో రుణాలు పేరుకుపోతున్నాయని, వాటిని వసూలు చేయడంపై దృష్టి సారించాలని డీఆర్‌డీఏ పీడీ సత్యనారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మండలంలోని సంఘమిత్రలు, వెలుగు సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉన్నతి, శ్రీనిధి గురించి ఆయన వివరాలు కోరారు. అనంతరం బ్యాంకులకు వెళ్లి ఆయా మేనేజర్లతో సంఘాల ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల గురించి ఆరా తీశారు. రుణాల చెల్లింపులో జరుగుతున్న జాప్యం కారణంగా తలెత్తుతున్న సమస్యల గురించి మేనేజర్లతో చర్చించారు. ఈ సమావేశంలో డీపీఎంలు గంగార్జున్, వేణుమాధవ్, ఎఫ్‌పీఓ ఏపీఎం రమేష్, మండల ఏపీఎం దేవసేన, శ్రీనిధి మేనేజరు మౌనిక, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.



ఏపీ గ్రామీణ బ్యాంకు మేనేజరుతో చర్చిస్తున్న సత్యనారాయణ

మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యమే వాడాలి

● డీఈవో సుబ్రమణ్యం

మదనపల్లెటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో నిర్వాహకులు సన్నబియ్యం మాత్రమే వాడాలని డీఈవో సుబ్రమణ్యం సూచించారు. శుక్రవారం మదనపల్లె పట్టణంలోని జడ్పీ హైస్కూల్‌తో పాటు, భవిత కేంద్రాన్ని డీఈవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మధ్యాహ్న భోజన పథకానికి సరఫరా చేసిన పాత బియ్యాన్ని అలాగే నిల్వచేయాలని, ప్రభుత్వం నుంచి వచ్చే ఉత్తర్వుల ఆధారంగా వాటిని తిరిగి ఇచ్చేయాల్సి వుంటుందన్నారు. తల్లికివందనం పథకంపై విద్యార్థులకు ఆరు రకాల పోటీలు నిర్వహించాలని ఎంఈవోలకు సూచించారు. విద్యార్థుల ఉత్తమ ప్రదర్శనలను ఆయా పాఠశాలల్లో డిస్‌ప్లే చేయాలన్నారు. అనంతరం స్థానిక ఎంఈవో కార్యాలయంలో డీఈవో విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఒకే అజెండాలో పనిచేస్తాయని, వీటిలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు వేర్వేరు అజెండాలు వుంటాయన్నారు. జిల్లాలోని 302 మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో తరగతుల విభజన నిర్వహిస్తున్నామని, నాడు-నేడు పనుల్లో 85 నుంచి 90 శాతం పనులు పూర్తయిన భవనాలకు నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం త్వరలో నిధులు కేటాయించ నుందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఒకటో తరగతిలో డ్రాపౌట్లను పూర్తిగా నివారిం చామని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 15,482 మంది విద్యార్థులను ఒకటో తరగతిలో చేర్చడమే లక్ష్యం కాగా నేటికి 18,289 మంది చేర్చుకుని 118 శాతంతో లక్ష్యాన్ని దాటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను (స్కూల్‌బ్యాగులు, యూనిఫాం) పూర్తిగా పంపిణీ చేశామని, షూస్ సరఫరా ఆలస్యం కావడంతో ప్రస్తుతం అన్ని పాఠశాలలకు విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నామన్నారు. భవిత కేంద్రాల్లో ఆటిజంను ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ఐఈ కోఆర్డినేటర్ జనార్ధన్, హెచ్‌ఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మదనపల్లె ఎంఈవోలకు సూచనలిస్తున్న డీఈవో సుబ్రమణ్యం

గండికోట ప్రాజెక్టు పరిశీలన



గండికోట ప్రాజెక్టును పరిశీలిస్తున్న చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్రమూర్తి తదితరులు

కొండాపురం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టును జిల్లా నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీరామచంద్ర మూర్తి శుక్రవారం పరిశీలించారు. అదే విధంగా గండికోట ప్రాజెక్టు సొరంగాన్ని, సొరంగం వద్ద నుంచి ప్రాజెక్టులోకి వచ్చే కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి ప్రాజెక్టు నిర్వహణపై పలు జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులోని నీటిమట్టం వివరా లను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ కొండారెడ్డి, ఈఈ ఉమామహేశ్వర్లు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సెలవులో కలికిరి సబ్ రిజిస్ట్రారు

కలికిరి, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కలికిరి సబ్ రిజిస్ట్రారు పార్థసారధి సెలవులో వెళ్లారు. శుక్రవారం నుంచి 20 రోజుల పాటు ఆయన ఉన్నతాధికారులకు సెలవు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తును పరిశీలించిన రాయచోటి జిల్లా రిజిస్ట్రారు కార్యాలయం ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భువనేశ్వరికి శుక్రవారం రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రారు పార్థసారధి అవినీతి అక్రమాలు, డాక్యుమెంట్ రైటర్లతో వివాదాల గురించి శుక్రవారం ఆంధ్రజ్యోతి సమగ్ర కథనం రావడంతో ఉన్నతాధికారులు కూడా సీరియస్ అయినట్లు సమాచారం. కాగా రిజిస్ట్రేషన్‌కు వచ్చే వారితో ఆయన గతంలో దురుసుగా వ్యవహరించిన తీరుతెన్నుల గురించి పలు రకాల వీడియోలు కూడా బయటకొచ్చాయి. ఆయన ఇక్కడ చేరిన తొమ్మిది నెలల నుంచి రోజూ అనేక రకాల వివాదాలు, డబ్బుల కోసం వేధింపులు పరిపాటిగా మారాయి. చివరికి డాక్యుమెంట్ రైటర్లు సైతం మూకుమ్మడి ఆయనకు ఎదురు తిరిగారు. జిల్లా కలెక్టరు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ రాయచోటి డీఆర్, కడప డీఐజీలకు వివిధ రకాల ఆధారాలతో డాక్యుమెంట్ రైటర్లు మొరపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన దీర్ఘకాలం సెలవుపై వెళ్లారు.



కలికిరి సబ్ రిజిస్ట్రారు పార్థసారధి

వేర్వేరు ప్రమాదాల్లో ఒకరి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు



కారు ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన వ్యక్తి

ఓబులవారిపల్లె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కడప-చెన్నై జాతీయ రహదారిలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వివరాల్లోకి వెళితే.. మండలంలోని ముక్కావారిపల్లె గ్రామ పంచాయతీలో అమృతవారిపల్లె వద్ద దళితవాడకు చెందిన గుండ్ల నారాయణ(40) హైవేరోడ్డుపై నడిచి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఏపీ 40 బీహెచ్ 2497 నంబరు గల కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ మహేష్ తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కారు ఢీకొనడంతో...

మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగంపేట దళితవాడకు చెందిన ఒంటిమిట్ట ఈశ్వరయ్య టిఫిన్ కోసం వస్తుండగా మలుపు తిరిగే క్రమంలో ఎదురుగా వస్తున్న ఏపీ 21ఎస్ 7678 నంబరు గల మారుతి సుజికి కారు ఢీకొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భార్య పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరికి..

రామసముద్రం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీ దాసార్లపల్లె సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. దాసార్లపల్లె సమీపంలోని ఘాట్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోయవీధికి చెందిన అశోక్‌ఆచారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం రామసముద్రం ప్రభుత్వాస్పత్రి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అశోక్‌ను మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పొలంలో కొండచిలువ

● చాకచక్యంగా పట్టుకున్న అటవీ అధికారులు



కొండచిలువను గోనె సంచిలో వేస్తున్న అటవీ రేంజి డీఆర్వో

ముద్దనూరు జూన్ 27 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు రోడ్డులోని ఓ రైతు పొలంలో ఉన్న దాదాపు 8 అడుగుల కొండ చిలువను శుక్రవారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. గురువారం సాయంత్రం కొండ చిలువ పొలంలో ఉన్న కోడిని చుట్టేసి చంపడం చూసి పొలం వద్ద ఉన్న వారు బిత్తరపోయి ఇంటికి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం వచ్చి చూడగా కొండ చిలువ కోడిని చంపి తిని పడుకొని ఉంది. ఈ సమాచారం అటవీ అధికారులకు తెలియజేయడంతో అటవీ రేంజి డీఆర్వో శ్రీనివాసులు తన సిబ్బందితో వచ్చి కొండ చిలువ ఎక్కడికి పోకుండా ఎక్స్‌కవేటర్‌తో చుట్టూ మట్టివేశారు. కొండ చిలువ నోటిని చేత్తో గట్టిగా పట్టుకొని తోక వైపు నుంచి గోనె సంచిలో వేసి, అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

వెలుగులోకి 18వ శతాబ్దం నాటి విగ్రహం



బ్రహ్మంగారిమఠం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేకలకుంట్ల గ్రామం ఎస్సీ కాలనీకి సమీపంలో 18వ శతాబ్దం నాటి విగ్రహం బయల్పడిందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు ఉదయం తన పొలాన్ని దుక్కి దున్నుతుండగా ఈ విగ్రహం బయల్పడిందన్నారు. ఈ ప్రాంత అలనాటి చరిత్రను తెలిపేందుకు ఈ విగ్రహం సాక్ష్యాధారమని అన్నారు. ఇది ఒక మహిళా విగ్రహమని... ఎడమ వైపు కొప్పు ధరించి.. మెడలో పెండెంట్ (పతకం) ఉందని చెప్పారు. ఎడమ వైపు చేతిలో ఒక చంటి పిల్లోడు, కుడివైపు చేతిలో ఒక పుష్పం చేతబట్టినట్లు ఆనాటి శిల్పకారులు అద్భుతంగా చెక్కారని ఆయన వెల్లడించారు. ఈ విగ్రహం గురించిన సమాచారాన్ని కడప యోగివేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగపు సహాచార్యులు కోట మృత్యుంజయరావుకు తెలుపగా ఆయన ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహమని స్పష్టం చేసినట్లు రమేశ్ వివరించారు.

టెక్నాలజీపై శిక్షణకు అవగాహన ఒప్పందం



టెక్నాలజీపై ఒప్పందం చేయించుకుంటున్న కేఎస్ఆర్ఎం ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి, కంపెనీ ప్రతినిధులు

సీకేదిన్నె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఇన్నోమాటిక్స్ రీసెర్చ్ ల్యాబ్ హైదరాబాదు వేగంగా అభివృద్ధి చెందుతున్న హెడ్టెట్ సంస్థ భవిష్యత్తు టెక్నాలజీపై కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలతో కీలక అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్, ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్, పైథాన్, జనరేటివ్ ఏఐ, అమెజాన్ వెబ్‌సర్వీసెస్, డిజిటల్ మార్కెటింగ్ వంటి అధునాతన అవసరమైన సాంకేతిక శిక్షణను అందించడమే లక్ష్యమని ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ శిక్షణ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కందుల విద్యాసంస్థల అధినేత డాక్టర్ కందుల చంద్ర ఓబుళరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ టీఎస్‌ప్రసాద్, ప్రొఫెసర్ గిరిధర్, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కడప-రేణిగుంట హైవే రోడ్డు క్లియరెన్స్‌పై చర్చలు

● డీఎఫ్‌వోను కలిసిన అన్నమయ్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు



డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్‌తో చర్చిస్తున్న సాయిలోకేశ్

రాజంపేట, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కడప-రేణిగుంట జాతీయ రహదారికి అటవీశాఖ అనుమతుల విషయంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ చర్చలు జరిపారు. శుక్రవారం డీఎఫ్‌వో కార్యాలయానికి వెళ్లి డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్‌ను కలిసి ఈ విషయంపై చర్చించారు. హైవేరోడ్డుకు రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అటవీశాఖ అనుమతులు రాక పనులు ప్రారంభించ లేదని, ఈ రహదారి పనులు పూర్తి కాకపోవడంతో డబుల్‌లైను రోడ్డులో వాహనాల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రోడ్డు క్లియరెన్స్ విషయాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఫోన్‌లో అటవీశాఖ అధికారులతో చర్చించారని, కాబట్టి వెంటనే ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంపై ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయాలని, అలాగే జిల్లాలో పర్యాటక ప్రాంతమైన హార్సిలీహిల్స్ ప్రాంతంలో ఆకతాయిలు గుట్కా ఇతర మత్తుపదార్థాలు తీసుకెళుతున్నారని, వీటిపై చర్యలు తీసుకోవాలని డీఎఫ్‌వోను కోరారు. ఫారెస్టు క్లియరెన్స్ విషయంపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామని, త్వరలో అనుమతులు లభిస్తాయని డీఎఫ్‌వో తెలిపారు.

వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి



మాట్లాడుతున్న అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవిబాబు

పులివెందుల రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధులపై ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ.. వ్యాధుల నియంత్రణకు అంకితభావంతో పనిచేయాలని అడిషనల్ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ రవిబాబు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి టీబీ, లెప్రసీ, హెచ్ఐవీ, సురక్ష కేంద్రాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్‌తో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ గురించి చర్చించారు. అనంతరం బాకరాపురంలోని యూపీహెచ్‌సీని సందర్శించి ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడు తూ హెచ్ఐవీ, క్షయ, కుష్టు వ్యాధుల పట్ల ప్రజలను మరింత అప్రమత్తం చేయాలన్నారు. తాత్కాలిక సుఖాలకు పాల్పడి హెచ్ఐవీ బారిన పడుతున్న విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే క్షయ అనేది గాలి ద్వారా వ్యాపిస్తుందని, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి వెంటనే సోకుతుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే క్షయబారిన పడిన వారు మాస్క్ ధరించాలని, పౌష్టికాహారం తీసుకోవాలనే విషయాన్ని తెలియ జేయాలన్నారు. అలాగే స్పర్శలేని పొడలు, వేళ్లు మొద్దుబారిపోవడం లాంటివి కుష్టు వ్యాధి లక్షణాలని వాటిని గుర్తిస్తే వెంటనే స్థానిక ఆసుపత్రిని సందర్శించాలని ప్రజలకు తెలపాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శాంతికుమార్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఏపీహెచ్ఈఓ, టీబీ, హెచ్ఐవీ సిబ్బంది పాల్గొన్నారు.

రామ్‌దేవ్ బాబాకు స్థలం కేటాయింపును తక్షణమే రద్దు చేయాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

రాయచోటిటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ఊటీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో రామ్‌దేవ్ బాబాకు స్థలం కేటాయింపును తక్షణమే రద్దు చేయాలని, ప్రకృతి సంపదలను కార్పొరేట్ సంస్థల చేతిలో పెడితే చూస్తూ ఊరుకోమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా నిలిచిన రామ్‌దేవ్ బాబా సంస్థలకు భూమి కేటాయింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హార్సిలీ హిల్స్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సంప్రదించి ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. హార్సిలీహిల్స్‌లో గతంలో వైసీపీ ప్రభుత్వం యాత్ర సినిమా డైరెక్టర్‌కు భూకేటాయింపు చేస్తే వ్యతిరేకించిన ఆనాటి కూటమి నాయకులు నేడు పతంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు.

కీచక ఉపాధ్యాయుడు సస్పెన్షన్

జమ్మలమడుగు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పెద్దముడియంమండలం జంగాలపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు మస్తాన్‌ను సస్పెండ్ చేసినట్లు డీఈవో షంషుద్దీన్ తెలిపారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎంఈవో చంద్రశేఖర్‌రావు గ్రామంలో విచారించారన్నారు. అక్కడ విద్యార్థినుల తల్లిదండ్రులు, ఇతరులు తెలిపిన వివరాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా జిల్లాలో ఇలాంటి ప్రవర్తన కలిగిన ఉపాధ్యాయులు ఉంటే ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నా రు. కాగా, జంగాలపల్లిలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ ఉపాధ్యాయుడిపై సంబంధిత అధికారులు పోక్సో కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జమ్మలమడుగులోని కన్నెలూరు విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈవో చంద్రశేఖర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు సుబహాన్, తదితరులు పాల్గొన్నారు.

ఆరు నెలలుగా కోమాలోనే..

● రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు మృతి



మృతి చెందిన శ్రీనాథ్‌రెడ్డి (ఫైల్)

ములకలచెరువు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆరు నెలలు కోమాలోనే ఉన్న రైతు చివరకు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం యర్రబల్లికి చెందిన శ్రీనాథరెడ్డి(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈక్రమంలో ఆరు నెలల క్రితం పని నిమిత్తం ద్విచక్రవాహనంలో ములకలచెరువుకు వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ములకలచెరువు మర్కెట్ యార్డు ఎదురుగా ఇతని ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో కోమాలోకి వెళ్లాడు. అనంతపురం లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించారు. అయితే శ్రీనాథరెడ్డి కోమాలో నుంచి బయటకు రాకపోవడంతో డాక్టర్లు చేసేది లేక ఇటీవల ఇంటికి పంపించేశారు. పరిస్థితి విషమించి గురువారం రాత్రి శ్రీనాథరెడ్డి మృతి చెందాడు.

ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలం

వేముల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పులివెందుల, లింగాల, వేముల మండలాలు ఆయిల్ ఫామ్ సాగుకు అనుకూలంగా ఉన్నాయని జిల్లా ఉద్యానశాఖ అధికారి రవిచంద్రబాబు తెలిపారు. శుక్రవారం ఆయిల్ ఫామ్ మెగాప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా వేములలో ఉద్యా నశాఖ, ఎంకేఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చేయనున్న రైతులకు ఉద్యానశాఖ ద్వారా మొక్కలు నాటుకునేదుకు రూ.27వేలు, నాలుగేళ్ల పాటు మొక్కల నిర్వహణకు సంవత్సరానికి హెక్టర్‌కు రూ.5250, అంతర్ పంటలు వేసుకునేందుకు సంవత్సరానికి హెక్టార్‌కు రూ.5250 సబ్సిడీ ఇస్తారన్నారు. అనంతరం వేములలో ఓ రైతు సాగుకు ఆసక్తి చూపడంతో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. కార్యక్రమలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్‌రెడ్డి, ఉద్యాన అధికారి రాఘవేంద్రరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చ సంఘ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల్లో అక్రమాలు

● ఒక ఈఈకి ఊరట.. మరో ఈఈకి రెండు ఇంక్రిమెంట్లు కోత

కలికిరి / పులివెందుల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణంలో 2014 లో వేసిన సీసీ రోడ్ల పనుల్లో జరిగిన అక్రమాల్లో ఇద్దరు కడప పీహెచ్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్లను బాధ్యులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ పనుల్లో జరిగిన అక్రమాలకు సంబంధించి అభియోగాలపై ఉన్నత సాయి ఇంజినీర్లతో విచారణ జరిపించారు. ఇందులో నిర్ధారణ అయిన వాటికి సంబంధించి అప్పటి కడప పీహెచ్ ఈఈ ఆర్.నగేష్ బాబును బాధ్యుడిని చేసూ రెండు ఇంక్రిమెంట్లు కోత విధించింది. ఇవే పనుల్లో మరో ఈఈ టి.మోహన్‌పై ఏడు అభియోగాలు నమోదు కాగా అందులో నాలుగు అంశాల్లో ఆయనను బాధ్యుడిని చేసింది. అయితే తీవ్రమైన అనారోగ్యంతో తిరుపతిలో చికిత్స పొందుతున్న తాను విచారణకు హాజరు కాలేకపోయినట్లు మోహన్ ప్రభుత్వానికి విన్నవించారు. దీనిపైన మరో మారు విచారించి నివేదిక ఇవ్వాల్సిందిగా చీఫ్ ఇంజినీరును ప్రభుత్వం ఆదేశించింది. దరిమిలా తాజాగా మోహన్ తీవ్ర అనారోగ్యంతో చైన్నై ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నందున ఆయనపై చర్యలను ఉపసంహరిం చాలని చీఫ్ ఇంజినీరు ప్రభుత్వానికి సిఫారసు చేశారు. వీటన్నింటినీ పరిశీలించిన ప్రభుత్వం అభియోగాల నుంచి మోహన్‌కు పూర్తి విముక్తి కలిగించింది. ఈ మేరకు రెండు వేర్వేరు ఉత్తర్వులను మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ శుక్రవారం జారీ చేశారు.

పటిష్టస్థితిలో కడప.. వెనుకంజలో నెల్లూరు జట్టు



ప్రణీల్‌రెడ్డి , సుదర్శన్, జయంత్‌కృష్ణ

కడప స్పోర్ట్స్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఏసీఏ అండర్-19 మెన్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లలో పటిష్ట స్థితిలో కడప జట్టు ఉండగా, నెల్లూరు జట్టు వెనుకంజలో ఉంది. ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప కర్నూలు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో శుక్రవారం ఓవర్‌నైట్ స్కోర్ 401 పరుగులతో తిరిగి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 175.4 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 765 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అంతకు ముందు కడప జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆటలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 401 పరుగుల పటిష్ట స్థితిలో వున్న సంగతి తెలిసిందే. కాగా మొదటిరోజు ఆటలో 201 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ప్రణీల్‌రెడ్డి రెండవ రోజు బ్యాటింగ్‌కు దిగి 353 పరుగులు చేయడం విశేషం. అలాగే 114 పరుగులు చేయడంతో జట్టు భారీ స్కోర్ సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు ఆట ముగిసే సమయానికి 7 ఓవ ర్లలో 1 వికెట్ కోల్పోయి 14 పరుగులు చేసింది. దీంతో కర్నూలు జట్టు మరో 751 పరుగుల లోటుతో ఎదురీదుతుంది.

కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు-అనంతపురం జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో తొలుత నెల్లూరు జట్టు బ్యాటింగ్‌కు దిగి మొదటి ఇన్నింగ్స్‌లో 50 ఓవర్లలో 212 పరుగులకే ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి 194 పరుగులు చేసింది. తిరిగి రెండవరోజైన శుక్రవారం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొత్తంగా 77 ఓవర్లలో 524 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో జయంత్‌కృష్ణ 221 పరుగులు, వీరారెడ్డి 157 పరుగులు చేశారు. దీంతో అనంతపురం జట్టుకు 312 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌కు దిగిన నెల్లూరు జట్టు రెండవరోజు ఆట ముగిసే సమయానికి 40 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. మరో 158 పరుగుల వెనుకంజలో ఎదురీదుతోంది.

బీటెక్ ఫైనల్ సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలను విడుదల చేస్తున్న వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫైనల్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వైవీయూ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు విడుదల చేశారు. శుక్రవారం తన చాంబర్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రొద్దుటూరు వైఎస్సార్ వైవీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డితో కలిసి ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బీటెక్‌లోని ఆరు బ్రాంచ్‌లకు కలిపి 236 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 234 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇద్దరు మాత్రమే ఫెయిల్ అయ్యారని తెలిపారు. 99.30 శాతం ఉత్తీర్ణత లభించిందని వివరించారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్, సీఎస్ఈ బ్రాంచ్, ట్రిపుల్‌ఈ బ్రాంచ్, ఎంఈ బ్రాంచ్, ఎంఎంటి బ్రాంచ్‌లలో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ఈసీఈ విభాగంలో 95.70శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణతో పాటు త్వరితగతిన సమాధాన పత్రాల మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల ప్రక్రియ పూర్తి చేసిన పరీక్షల విభాగాన్ని వీసీ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు.

అత్యున్నత లక్ష్యాలకు అద్భుత వేదిక కడప ఆర్ట్స్ కళాశాల




విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్

కడప ఎడ్యుకేషన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అత్యున్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులకు అద్భుత వేదిక కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీ పీజీ సెట్ 2025) ఫలితాల్లో ఎం.కామ్ సబ్జెక్ట్‌లో రాష్ట్రవ్యాప్త మొదటి ర్యాంకును సాధించిన కళాశాల విద్యార్థి ఎం.చిన్మయ వెంకటసాయికి నగదు బహుమతి అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. కంప్యూటర్ ల్యాబ్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, విశాలమైన ఆటస్థలం, అతిపెద్ద లైబ్రరీ, అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, శివరాం, రెడ్డిబాష, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

కన్సల్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప, కలెక్టరేట్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల జీవనోపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కన్సల్టెన్స్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హజరత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు కడప.ఏపీ.జీవోవి. ఇన్ వెబ్ సైట్‌లో సంప్రదించాలన్నారు.



నవోదయ / సైనిక్
2025-నవోదయ నందు 27 సీట్లు, సైనిక్ నందు- 17 సీట్లు సాధించిన శ్రీ దిన్నెపాటి బసిరెడ్డి వికాస్ కోచింగ్ అడ్మిషన్లు జరుగుచున్నవి. హాస్టలు వసతి కలదు. సెల్: 93909 21596
Ajc-233446

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్
చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-233448

WANTED
Gridplus Solar Energy Wanted - Sales Executives @ Tirupathi, Kadapa & Proddatur, Exp. @ 1-2 years, Edu. - Degree, Helpers - 10th Pass / Fail @ Proddatur, Cell : 96663 66205
AJC-245019

WANTED TEACHERS
కడప నగరంలో ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు 8 to 10 తరగతులకు హిందీ (Salary: 25 to 27K), సోషియల్ (30 to 35K), ఫిజిక్స్ (30 to 35K), P.E.T. (male & female : 18 to 20K) టీచర్స్ కావలెను. Contact : 92926 07689, 90591 19922
Ajc-233210

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 237854

B.Ed. సర్టిఫికెట్ పోయినది
లింగందిన్నే సుప్రజ తండ్రి లింగందిన్నె నారాయణరెడ్డి, ఆలంఖాన్‌పల్లె, కడప నగరం, YSR కడపజిల్లా, ఆలంఖాన్‌పల్లె నుండి కడప 7రోడ్స్‌కు 20-06-25న ఆటోలో వస్తుండగా నా యొక్క B.Ed. ఒరిజినల్ సర్టిఫికెట్ ఉన్న కవర్ బ్యాగ్ ఎక్కడో పోయినది. దొరికిన వారు పై అడ్రస్‌కు సంప్రదించగలరు. 95606 40420,Roll No. 2607051 వెంకటేశ్వర యూనివర్శిటీ
Ajc-000

CHANGE OF NAME
I,PATHAN FAIZAN ALI (OLD NAME) S/O MOHAMMED SALEHA TABASSUM R/o. D. No: 78/2132-13 RAMARAJU PALLI NEAR BILTAP,, RAVINDRA NAGAR, KADAPA, Y.S.R. Dist, A P, Has Changed my Name as MOHAMMED FAIZAN (NEW Name) S/O MOHAMMED SALEHA TABASSUM
AJC-000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

యూనిట్ కార్యాలయం
9985411183
9985411189

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

కోనంపేట శ్మశానం గోడు ఎవరికీ పట్టదా..?

● శ్మశానానికి స్థలం ఏర్పాటు చేయాలని ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం శూన్యం

'శ్మశానం లేక చాలా ఇబ్బంది పడుతున్నాం.. గతంలో జాతీయ రహదారి పక్కన ఓ చిన్న స్థలంలోనే దహన క్రియలు చేసేవాళ్లం.. ఇప్పుడు అది కూడా జాతీయ రహదారి అభివృద్ధిలో వెళ్లిపోయింది. ఎన్నిసార్లు విన్నవించినా మాగోడు ఎవరికీ పట్టడం లేదు.. కూటమి ప్రభుత్వంలో అయినా శ్మశానం ఏర్పాటు చేయాలని విన్నవిస్తున్నాం.' అంటూ లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట గ్రామస్థులు వేడుకుంటున్నారు. ఆ వివరాలు ఇవీ...



శ్మశానం ఏర్పాటు చేయాలని కోరుతున్న కోనంపేట గ్రామస్థులు

లక్కిరెడ్డిపల్లె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా ఒక గ్రామం ఉన్న చోట ఖచ్చితంగా శ్మశాన వాటిక ఉండాలి. ఎందుకంటే పుట్టిన వాడు గిట్టక తప్పదు అన్నట్టుగా ఖచ్చితంగా మరణించిన తర్వాత దహన క్రియలు చేసుకోవడానికి శ్మశానం అనేది ఎంతో అవసరం. కోనంపేట గ్రామంలో హిందువులు, ముస్లింలు సుమారు 250 కుటుంబాలు జీవిస్తున్నారు. ముస్లింలకు మాత్రం శ్మశానం ఉంది. హిందువులకు మాత్రం శ్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్మశానం లేక కొంత మంది త మ పొలాల వద్ద, తోటల వద్ద ఇళ్ల, స్థలాల వద్ద దహన క్రియలు చేసుకుంటున్నారు. ఎలాంటి స్థలాలు లేని వారు వేంపల్లె జాతీయ రహదారి ప క్కన ఉన్న కొద్ది స్థలంలోనే దహన క్రియలు చేసు కునే వారు. వేంపల్లి జాతీయ రహదారి ఫోర్‌లైన్ రావడంతో చెరువులోకి వెళ్లేదారి పక్కన ఉన్న పొలం యాజమాని కంచనాటేశాడు. దీంతో అక్కడికి వెళ్లేందుకు కూడా దారిలేక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



జాతీయ రహదారికి పోగా మిగిలిన కొద్దిపాటి శ్మశానం

రహదారి పక్కనే ఉన్న చిన్న స్థలంలో దహన క్రియలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తహసీల్దార్, కలెక్టర్‌కు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేశామని సర్పంచ్ లక్ష్మీనారాయణ, వార్డు మెంబర్లు తెలిపారు. ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వమైనా శ్మశానానికి స్థలం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శ్మశానం లేక ఇబ్బంది పడుతున్నాం

ఎన్నో ఏళ్లుగా గ్రామానికి శ్మశానం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఉన్న కాస్త శ్మశాన స్థలం జాతీయ రహదారికి పోయింది. శ్మశానం లేక ఇళ్ల వద్ద, పొలాల వద్ద దహన క్రియలు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా శ్మశానం ఏర్పాటు చేయాలి. - పురుషోత్తం, కోనంపేట గ్రామం

నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ

లక్కిరెడ్డిపల్లె, జూన్27(ఆంధ్రజ్యోతి): నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లక్కిరెడ్డిపల్లె అర్బన్ స్టేషన్ ఎక్సైజ్ సీఐ కిశోర్‌కుమార్ హెచ్చరించారు.శుక్రవారం కోనంపేట పంచాయతీలోని వడ్డెపల్లిలో నాటుసారా విక్రయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు విస్తృత దాడులు చేపట్టారన్నారు. ఆ గ్రామ సర్పంచ్, రెవెన్యూ అధికారి, మహిళా పోలీస్, కమిటీ సభ్యులు అటవీశాఖ బీట్ అధికారి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, స్వయం సహాయక సంఘాలు నాటుసారాపై అవగాహన కల్పించాలన్నారు. ఎవరైనా నాటు సారా కాచి విక్రయిస్తే 12405 లేదా 9440902594కు ఫోన్ చేసి తెలియజేయాలన్నారు.

చెత్త రహిత గ్రామంగా చేద్దాం : ఎంపీడీవో



పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో, సిబ్బంది

ఓబులవారిపల్లె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : ఓబులవారిపల్లె మేజర్ గ్రామ పంచాయతీని చెత్తరహిత పంచాయతీగా తీర్చిదిద్దామని ఎంపీడీవో అన్నారెడ్డి మల్‌రెడ్డి, ఈవోపీఆర్డీ రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓబులవారిపల్లె గ్రామ పరిధిలోని వీధుల్లోని చెత్తను పంచాయతీ కార్యదర్శి భారతి ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్ల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే చెత్త నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు.

పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ విజయరాజు

సిద్దవటం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : గేదెలు, బర్రెలు, మేకలకు వైద్యం అందించడానికి సిబ్బంది అందుబాటులో ఉండాలని మాచుపల్లె వెటర్నరి వైద్యాధికారి విజయరాజు సూచించారు. మండలంలోని మాచుపల్లె పశువైద్యశాలలో జ్యోతి, టక్కోలి, వంతాటిపల్లె గ్రామాలకు చెందిన పశువైద్య సిబ్బందితో ఆయన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జూలై 10 వరకు నట్టల నివారణకు క్యాక్రమం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెటర్నరి వైద్య సిబ్బంది జిలానిబాషా, భారతి, మహబూబ్ బాషా, గోపాలమిత్ర, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

పెరియవరం గ్రామంలో ఉచిత వైద్య సేవలు



వైద్యసేవలో పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు

రాజంపేట టౌన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పుల్లంపేట మండలంలోని పెరియవరం గ్రామాన్ని రాజంపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు దత్తత తీసుకుని శుక్రవారం ఉచిత వైద్య సేవలు అందించారు. అసోసియేషన్ అధ్యక్షుడు చలమయ్య, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.బాలరాజు, కార్యదర్శి జి.శ్రీహరి, కోశాధికారి ఎన్.ధనశ్రీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి ఉచితంగా షుగర్, బీపీ వ్యాధులకు మందులను పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతిఒక్కరికి హెల్త్‌కార్డులు అందజేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ చెన్నూరు సునీల్, జగన్‌మోహన్, అనిల్‌కుమార్, అరవింద్, లలిత తదితరులు పాల్గొన్నారు.

నియంతలా చంద్రబాబు పాలన

● మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రాయచోటి టౌన్, జూన్27(ఆంధ్రజ్యోతి): నియంతలా చంద్రబాబు పాలన కొనసాగుతోందని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో అన్నమయ్య జిల్లా వైసీపీ ముఖ్య నేతలు, మండల నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ జగన్ కంటే మెరుగ్గా పథకాలను అందిస్తామని, చంద్రబాబు ప్రజలను జన్మించి మోసం చేశారన్నారు. ప్రభుత్వంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రజలకు నేరుగా రూ.3 లక్ష కోట్ల నిధులను అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మదనపల్లె ఇన్‌చార్జి నిస్సార్ అహ్మద్, నుగవాసి బాలసుబ్రమణ్యం, పలు నియోజకవర్గాలకు చెందిన వైసీపీ నేతలు, వైసీపీ మండల నేతలు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి

రాయచోటిటౌన్, జూన్27(ఆంధ్రజ్యోతి): రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలని హెల్పింగ్ హ్యాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఖైనుద్దీన్ అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని బోసనగర్‌కు చెందిన ఓ గర్భిణీకి అత్యవసర సమయంలో బీ ప్లస్ రక్తం అవసరం కావడంతో దీప బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేయించి అందించారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన మహమ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ కమిటీ సభ్యులు మహమ్మద్, సుఫియాన్, జావిద్, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వీఆర్‌ఏల వినతి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

రాయచోటి(కలెక్టరేట్), జూన్27(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లాలో పనిచేస్తున్న వీఆర్‌ఏలు శుక్రవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏ క్యాడర్ నుంచి వాచ్‌మెన్, నైట్ వాచ్‌మెన్, ఆఫీసు సబార్డినేట్ కేడర్లకు పదోన్నతుల కోసం విన్నవించుకున్నామన్నారు. అందుకు స్పందించిన కలెక్టర్ త్వరలోనే సీనియారిటీ జాబితా ప్రకారం పదోన్నతులకు చర్యలు తీసుకుంటామన్నారని పేర్కొన్నారు.

విద్యాసామగ్రి వితరణ

పుల్లంపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పాల విజయకుమార్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా మహిళా విభాగం వైస్ చైర్మన్, టీడీపీ మహిళా నాయకురాలు సౌభాగ్యలక్ష్మీ శుక్రవారం పుల్లంపేటలో విద్యార్థులకు విద్యాసామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీతారాంపేట, పెరియవరం ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.

రేపు మాతమ్మ జాతర

పెనగలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) :నల్లపురెడ్డిపల్లె దళితవాడలో ఆదివారం మాతమ్మ జాతర జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. మాతమ్మతో పాటు యల్లమ్మ, గంగమ్మ దేవతలకు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు వివరించారు.

అనంతరాజుపేట మాజీ సర్పంచ్ మృతి



పంజం సుకుమార్‌రెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు (ఇన్‌సెట్) సుకుమార్‌రెడ్డి(ఫైల్)

రైల్వేకోడూరు,జూన్ 27(ఆంధ్రజ్యోతి):మండలంలోని అనంతరాజుపేట మాజీ సర్పంచ్ పంజం సుకుమార్‌రెడ్డి (59) అనారోగ్యంతో చెన్నై అపోలో ఆస్పత్రిలో శుక్రవారం మృతిచెందారు. మృతదేహాన్ని చెన్నై నుంచి అనంతరాజుపేట తూర్పుపల్లెకు తరలించారు. శనివారం దహన క్రియలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైల్వేకోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైసీపీ క్యాడర్ అంతా తూర్పుపల్లెకు చేరుకుని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా సుకుమార్‌రెడ్డి అనంతరాజుపేట పంచాయతీలో నాలుగు సార్లు సర్పంచ్‌గా పోటీచేసి గెలుపొందారు. పంచాయతీలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు నిర్వహించారు. అనంతరాజుపేట ఉద్యాన పరిశోధన స్థానానికి పంజం కుటుంబీకులు వందలాది ఎకరాలను ఉచితంగా అందించారు. వీరిది రాజకీయంగా బలమైన కూడా కుటుంబం. అనంతరాజుపేట గిరిజనులకు భూదాన ఉద్యమంలో భూమి ఇచ్చారు. పంజం సుకుమార్‌రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్నారు. వైఎస్ మరణంతో జగన్ పార్టీలో కీలకంగా పని చేశారు. రైల్వేకోడూరులో డాల్ఫిన్‌డేల్ స్కూలు ఏర్పాటు చేశారు. పంజం సుకుమార్‌రెడ్డి మృతితో రైల్వేకోడూరు మం డలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు శనివారం సెలవు ప్రకటించారు.

జయాపజయాలను సమానంగా స్వీకరించాలి

నందలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులు జయాపజయాలను సమానంగా స్వీకరించాలని బీజేపీ రాజంపేట అసెంబ్లీ కోకన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్ పేర్కొన్నారు. అరవపల్లెలోని నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అరవపల్లె క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో చేపట్టిన టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఇందులో ప్రెస్ లెవన్స్‌పై జూనియర్ ఫైటర్స్, సౌమ్యనాథ లెవన్స్‌పై మండపల్లె జట్టు విజయం సాధించాయి.

వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షురాలికి సన్మానం



కృష్ణకుమారిని సత్కరిస్తున్న కొండూరు శరత్‌కుమార్‌రాజు

రాజంపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): వాకర్స్ అసోసియేషన్ జాతీయ మాజీ అధ్యక్షురాలు కృష్ణకుమారికి శుక్రవారం సత్కరించారు. రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో ఆ పాఠశాల కరస్పాండెంట్ కొండూరు శరత్ కుమార్‌రాజు ఆధ్వర్యంలో పాఠశాలకు ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణకుమారి వాకర్స్ జాతీయ అధ్యక్షురాలిగా ఎనలేని సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు.

నారాయణ నెల్లూరుకు బస్సు సౌకర్యం : ఆర్టీసీ డీఎం

పెనగలూరు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి) : పెనగలూరు మండలంలోని నారాయణనెల్లూరు గ్రామానికి శనివారం నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు రాజంపేట డిపో మేనేజర్ రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం తమ సిబ్బందితో కలిసి నారాయణనెల్లూరుకు వెళ్లి పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నుంచి పెనగలూరుకు వెళ్లే బస్సు నారాయణనెల్లూరుకు వెళ్లి అక్కడి నుంచి పెనగలూరుకు వెళుతుందన్నారు. తిరిగి వచ్చేటప్పుడు పెనగలూరు నుంచి నారాయణనెల్లూరుకు వెళ్లి రాజంపేటకు చేరుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

PUBLIC NOTICE

Under instructions from my client M/s Shriram Finance Limited, RAYACHOTY Branch. I issue the following notice. My client company intends to grant a loan facility to **Smt. Penchalamma W/o Pallam Srinivasulu** D.No. 15/8, Thurpu Malapalli, H/o Polimerapalli Village, Post, T.Sundupalli Mandal, Annam-ayya District under equitable mortgage by way of deposit of title deeds in respect of the schedule mentioned property. Hence the public at large, banks, financial institutions or any individual money lenders are hereby informed that if any objections regarding the said loan, the public shall inform in writing within five days from the date of this notice for the below mentioned schedule property, otherwise it shall be deemed that there are no objection from anybody and any objections received after five days will not binding upon my client's company for the below schedule property.

SCHEDULE OF PROPERTY:-Annamayya Dist. erstwhile YSR Kadapa District, T.Sundupalli Sub.Reg. Dist. T.Sundupalli Mandal at T.Sundupalli Village fields at Edigapalli in **Sy. No. 522/1**, an extent of **100 Square Yards** out of Ac. 4-08 cents at Gajulapalli Sreeram Nagar, 3rd Ward. **Bounded by:** East – Site in Plot No.88, West - 30 Feets width Rasta, North - Site in Plot No.18, South - Site in Plot No. 57 **Measuring :** East - West (Length) = 45 feets, North - South (Width) = 20 feets. (Property covered in registered sale deed No. 20/2025 (S.R.O. T.Sundupalli)

C. SUNIL KUMAR REDDY, B.A., B.L., ADVOCATE, Rayachoty, 9441738746

RAYACHOTY MUNICIPALITY

'ap eprocurement Tender Notice'

Rc.No. 1624/2020/E1 Dt: 27.06.2025

Sl.No.	Name of the Grant	No. of Works
1.	15th Finance Commission Grant for the year 2022-23 (2nd Installment) (Un-tied) & 2023-24 (1st Installment) (Un-tied)	25
2.	General Funds for the year 2024-25	13

Contact : Municipal Assistant Engineer, Rayachoty Municipality.

Further details can be seen www.apeprocurement.gov.in

Bid document download start date & time 27/06/2025@10.00 AM

Bid document download end date & time 11/07/2025 @ 4.00 PM

Bid submission closing date & time 11/07/2025 @ 4.30 PM

COMMISSIONER

RAYACHOTY MUNICIPALITY

గ్రామ కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

రామాపురం, జూన్27(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ సచివాలయాల కార్యదర్శులకు పని భారం, పని ఒత్తిడి తగ్గించాలని మండలంలోని 13 గ్రామ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీవో జాషువాకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శులు ఇప్పటికే గ్రామ పంచాయతీల్లోని అన్ని రకాల సర్వేలు, స్వర్ణ పంచాయతీ పనులు, ఇంటి పన్నుల వసూలు, పీఆర్ వన్‌యాప్ రెవెన్యూ వారి పీజీఆర్ఎస్ పనులు, గ్రామ సభలు, గ్రామ పంచాయతీ సమావేశాలు, పంచాయతీ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల విధులు, ప్రోటోకాల్ విధులు ఇలా అన్ని రకాల పనులు చేస్తున్నారన్నారు. మళ్లీ పంచాయతీరాజ్ కమిషనర్ చెత్త నుంచి సంపద సృష్టి అని ఏడు గంటలకే గ్రామాలకు వెళ్లి చెత్త సేకరణ, క్లోరినేషన్ పనులు, ఫోటో పెట్టమనడం కార్యదర్శులను పని దొంగలుగా చూడడం దారుణమన్నారు.

లక్కిరెడ్డిపల్లె: తాము సామూహిక సెలవుపై వెళుతున్నామని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఇన్‌చార్జి ఎంపీడీవో ఉషారాణికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిభారం వల్లే సెలవుపై వెళ్తున్నామన్నారు. ఎక్కువ సమయం పని గంటలకే కేటాయించడంతో తమ కుటుంబ జీవితానికి దూరం అవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం జనరల్ సెక్రటరీ రజనీశ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, నాగమని, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు



నూతనంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శులు

రాజంపేట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండంలోని 25 పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో ప్రత్యేక సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వపరంగా రావాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ హక్కులను సాధించుకునేందుకు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి కార్యదర్శుల యూనియన్‌ను ఉపయోగపడుతుందన్నారు. అధ్యక్షుడిగా సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, కమలాదేవి, ఆర్గనైజేషన్ సెక్రటరిగా కొత్తపల్లె శ్రీధర్, ట్రెజరర్‌గా జయసింహ, మీడియా కన్వీనర్‌గా ఇబ్రహీం, గౌరవ సలహాదారుగా కరిముల్లాను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

నిధులు స్వాహా చేశారంటూ డీపీవోకు ఫిర్యాదు



డీపీవో రాధమ్మకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

వీరబల్లి, జూన్27(ఆంధ్రజ్యోతి):మండల పరిధిలోని వంగిమళ్ల గ్రామ పంచాయతీ నిధులను ఈవోపీఆర్డీ రామచంద్రరెడ్డి గోల్మాల్ చేసి స్వాహా చేశారంటూ శుక్రవారం వంగిమళ్ల గ్రామస్థులు టీడీపీ నాయకులు జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మకు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి సంబంధించిన రూ.3 లక్షల 47 వేల నిధులను ఓ ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి జమ చేసి తిరిగి వారి నుంచి డబ్బు పొందారని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన ఈవోపీఆర్డీ రామచంద్రారెడ్డిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

శానిటేషన్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

రాయచోటిటౌన్, జూన్27(ఆంధ్రజ్యోతి):అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 4 నెలల వేతనాలను వెంటనే ఇవ్వాలని ఏఐసీసీటీయూ జిల్లా నేత మావులూరి విశ్వనాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ కార్మికులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ఇదే పరిస్థితి ఉన్నదన్నారు. పీలేరు ప్రభుత్వ హాస్పిటల్‌లో శానిటేషన్ కార్మికులకు నాలుగు నెలలు అవుతున్న వేతనాలు రాకపోవడం అన్యాయమన్నారు. జీవో నెంబర్ 549 ప్రకారం శానిటేషన్ కార్మికులకు రూ.16 వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.11800 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ఇదేమిటి జీతం తగ్గించి ఇస్తున్నారని అడిగితే బెదిరించడం దుర్మార్గం అని తెలిపారు. అంతేగాక రూ.16 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.11800 ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈఎస్ఐ, పీఎఫ్ అప్డేట్ కట్టడం లేదని ఆరోపించారు. వీక్లీ ఆఫ్‌లు ఇవ్వకపోవడం, క్యాజువల్ సెలవులు ఇవ్వకపోవడం 100 పడకల ఆసుపత్రులు పేరుకు మాత్రమే అన్నారు. కేవలం 14 మంది మాత్రమే పనిచేయడం బాధాకరమన్నారు. శానిటేసన్ యూనియన్ అధ్యక్షుడు రామాంజనేయులు,కార్యదర్శి రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట : ఎస్ఐ



పెన్నానదిలో ఇసుక అక్రమ రవాణా ప్రాంతంలో గోతులు తీయించిన ఎస్ఐ

సిద్దవటం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఇసుక అక్రమ రవాణాకు ఎస్ఐ మహమ్మద్‌రఫి అడ్డుకట్ట వేశారు. సిద్దవటం పెన్నానది హైలెవల్ వంతెన సమీపాన పెన్నానదిలోకి వెళ్లే రహదారిని ఎక్సకవేటర్‌తో గోతులు తీయించారు. ఈ సదర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదులు రావడంతో గోతులు తీయించామన్నారు. గ్రామంలో ఉన్నవారు మాత్రమే గృహ నిర్మాణ పనులకు ఉచితంగా తోలుకోవాలన్నారు. ఉచితం ముసుగులో అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా రవాణా చేయడం తగదన్నారు.

విద్యార్థికి పారితోషికం



పారితోషికం అందిస్తున్న స్కూలు యాజమాన్యం

రైల్వేకోడూరు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కాకతీయ స్కూలుకు చెందిన విద్యార్థి టీ. రమ్యశ్రీకి 2024-25 విద్యా సంవత్సరంలో పది పరీక్షల్లో 590 మార్కులు సాధించింది. శుక్రవారం స్కూలు యాజమాన్యం రూ.10,000 పారితోషకం అందించారు. ఈ సందర్భంగా స్కూలు డైరెక్టర్ కుమార్‌రాజు మాట్లాడుతూ విద్యార్థులను పోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు నారాయణ, శ్రీను పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం | జన్మదిన శుభాకాంక్షలు | ప్రమాణస్వీకారం | వివాహ మహోత్సవం | ఉద్యోగ విరమణ | విదేశీయానం | స్వదేశాగమనం

పొలిటికల్ యాడ్స్ | షష్ఠిపూర్తి మహోత్సవం | సినిమా యాడ్స్ | శ్రద్ధాంజలి | లీగల్ యాడ్స్ | ప్రభుత్వ ప్రకటనలు | క్లాసిఫైడ్స్

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.

ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం: సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప. Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు : కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134

కమలాపురం : 9985411183 | ప్రొద్దుటూరు : 9985921354, | పులివెందుల : 9985411183

జమ్మలమడుగు : 9985401296 | మైదుకూరు : 7989603861 | రాజంపేట : 9985411193

రాయచోటి: 9985411193 | బద్వేలు: 9985921375 | కోడూరు : 9985411193

వేర్వేరు ప్రమాదాల్లో ఒకరి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు


కారు ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన వ్యక్తి

ఓబులవారిపల్లె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): కడప-చెన్నై జాతీయ రహదారిలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వివరాల్లోకి వెళితే.. మండలంలోని ముక్కావారిపల్లె గ్రామ పంచాయతీలో అమృతవారిపల్లె వద్ద దళితవాడకు చెందిన గుండ్ల నారాయణ(40) హైవేరోడ్డుపై నడిచి వస్తుండగా ఎదురుగా వస్తున్న ఏపీ 40 బీహెచ్ 2497 నంబరు గల కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ మహేష్ తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కారు ఢీకొనడంతో...

మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగంపేట దళితవాడకు చెందిన ఒంటిమిట్ట ఈశ్వరయ్య టిఫిన్ కోసం వస్తుండగా మలుపు తిరిగే క్రమంలో ఎదురుగా వస్తున్న ఏపీ 21ఎస్ 7678 నంబరు గల మారుతి సుజికి కారు ఢీకొనడంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రైల్వేకోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఆర్టీసీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భార్య పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరికి..

రామసముద్రం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీ దాసార్లపల్లె సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. దాసార్లపల్లె సమీపంలోని ఘాట్ వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బోయవీధికి చెందిన అశోక్‌ఆచారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం రామసముద్రం ప్రభుత్వాస్పత్రి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అశోక్‌ను మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పొలంలో కొండచిలువ

● చాకచక్యంగా పట్టుకున్న అటవీ అధికారులు


కొండచిలువను గోనె సంచిలో వేస్తున్న అటవీ రేంజి డీఆర్వో

ముద్దనూరు జూన్ 27 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు రోడ్డులోని ఓ రైతు పొలంలో ఉన్న దాదాపు 8 అడుగుల కొండ చిలువను శుక్రవారం అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. గురువారం సాయంత్రం కొండ చిలువ పొలంలో ఉన్న కోడిని చుట్టేసి చంపడం చూసి పొలం వద్ద ఉన్న వారు బిత్తరపోయి ఇంటికి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం వచ్చి చూడగా కొండ చిలువ కోడిని చంపి తిని పడుకొని ఉంది. ఈ సమాచారం అటవీ అధికారులకు తెలియజేయడంతో అటవీ రేంజి డీఆర్‌వో శ్రీనివాసులు తన సిబ్బందితో వచ్చి కొండ చిలువ ఎక్కడికి పోకుండా ఎక్స్‌క వేటర్‌తో చుట్టూ మట్టివేశారు. కొండ చిలువ నోటిని చేత్తో గట్టిగా పట్టుకొని తోక వైపు నుంచి గోనె సంచిలో వేసి, అటవీ ప్రాంతంలో సురక్షితంగా వదిలారు. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

వెలుగులోకి 18వ శతాబ్దం నాటి విగ్రహం



బ్రహ్మంగారిమఠం, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేకలకుంట్ల గ్రామం ఎస్సీ కాలనీకి సమీపంలో 18వ శతాబ్దం నాటి విగ్రహం బయల్పడిందని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైస్ ఎంపీపీ కూనపులి రాజశేఖర్ నాయుడు ఉదయం తన పొలాన్ని దుక్కి దున్నుతుండగా ఈ విగ్రహం బయల్పడిందన్నారు. ఈ ప్రాంత అలనాటి చరిత్రను తెలిపేందుకు ఈ విగ్రహం సాక్ష్యాధారమని అన్నారు. ఇది ఒక మహిళా విగ్రహమని... ఎడమ వైపు కొప్పు ధరించి.. మెడలో పెండెంట్ (పతకం) ఉందని చెప్పారు. ఎడమ వైపు చేతిలో ఒక చంటి పిల్లోడు, కుడివైపు చేతిలో ఒక పుష్పం చేతబట్టినట్లు ఆనాటి శిల్పకారులు అద్భుతంగా చెక్కారని ఆయన వెల్లడించారు. ఈ విగ్రహం గురించిన సమాచారాన్ని కడప యోగివేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగపు సహాచార్యులు కోట మృత్యుంజయరావుకు తెలుపగా ఆయన ఇది 18వ శతాబ్దం నాటి విగ్రహమని స్పష్టం చేసినట్లు రమేశ్ వివరించారు.

ఎట్టకేలకు గంగమ్మ

మాన్యం భూముల వేలం

బి.కొత్తకోట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దేవదాయ, ధర్మదాయ శాఖ భూముల వేలం అనేక వాయిదాల అనంతరం పాక్షికంగా జరిగింది. మండల పరిధిలోని నల్లగంగమ్మ ఆలయ వాణిజ్య సముదాయాల రూముల అద్దెపై దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గంగాభవానీ ఆలయంలో వేలం నిర్వహించారు. రూ.8500లకు షాపు నంబరు1ని శ్రీరాజు, రెండో షాపును రూ.5000కు జి.సురేష్, 4వ షాపును రూ.8350లకు జి.సురేష్, 5, 6వ రూములు రెండూ కలిపి రూ.9200లకు సూర్యకుమార్ అత్యధిక పాటదారులుగా మొదటి స్థానంలో నిలిచి దుకాణాల నిర్వహణ హక్కులను దక్కించుకున్నారు. కాగా ఆంజనేయస్వామి ఆలయం, చెన్నకేశవాలయం, శివాలయ భూముల వేలం నిర్వహించలేదు. దీని వెనుక మతలబు ఏమిటని మండల ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ శశికుమార్, ఈవో మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్సల్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కడప, కలెక్టరేట్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రజల జీవనోపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కలెక్టర్ ఆధ్వర్యంలో కన్సల్టెన్స్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి హజరత్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు కడప.ఏపీ.జీవోవి. ఇన్ వెబ్ సైట్‌లో సంప్రదించాలన్నారు.

కడప-రేణిగుంట హైవే రోడ్డు క్లియరెన్స్‌పై చర్చలు

● డీఎఫ్‌వోను కలిసిన అన్నమయ్య బీజేపీ జిల్లా అధ్యక్షుడు


డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్‌తో చర్చిస్తున్న సాయిలోకేశ్

రాజంపేట, జూన్ 27(ఆంధ్రజ్యోతి): కడప-రేణిగుంట జాతీయ రహదారికి అటవీశాఖ అనుమతుల విషయంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ చర్చలు జరిపారు. శుక్రవారం డీఎఫ్‌వో కార్యాలయానికి వెళ్లి డీఎఫ్‌వో జగన్నాథ్‌సింగ్‌ను కలిసి ఈ విషయంపై చర్చించారు. హైవేరోడ్డుకు రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల నిధులు మంజూరు చేసిందని, అటవీశాఖ అనుమతులు రాక పనులు ప్రారంభించ లేదని, ఈ రహదారి పనులు పూర్తి కాకపోవడంతో డబుల్‌లైను రోడ్డులో వాహనాల రద్దీ ఎక్కువై ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రోడ్డు క్లియరెన్స్ విషయాన్ని బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించిన ఉప ముఖ్యమంత్రి ఫోన్‌లో అటవీశాఖ అధికారులతో చర్చించారని, కాబట్టి వెంటనే ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంపై ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేయాలని, అలాగే జిల్లాలో పర్యాటక ప్రాంతమైన హార్సిలీహిల్స్ ప్రాంతంలో ఆకతాయిలు గుట్కా ఇతర మత్తుపదార్థాలు తీసుకెళుతున్నారని, వీటిపై చర్యలు తీసుకోవాలని డీఎఫ్‌వోను కోరారు. ఫారెస్టు క్లియరెన్స్ విషయంపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తున్నామని, త్వరలో అనుమతులు లభిస్తాయని డీఎఫ్‌వో తెలిపారు.

వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి


మాట్లాడుతున్న అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవిబాబు

పులివెందుల రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు ప్రబలుతున్న వ్యాధులపై ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తూ.. వ్యాధుల నియంత్రణకు అంకితభావంతో పనిచేయాలని అడిషనల్ డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ రవిబాబు సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి టీబీ, లెప్రసీ, హెచ్ఐవీ, సురక్ష కేంద్రాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ శ్రీనివాస్‌తో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ క్యాంపెయిన్ గురించి చర్చించారు. అనంతరం బాకరాపురంలోని యూపీహెచ్‌సీని సందర్శించి ఆరోగ్య, ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ హెచ్ఐవీ, క్షయ, కుష్టు వ్యాధుల పట్ల ప్రజలను మరింత అప్రమత్తం చేయాలన్నారు. తాత్కాలిక సుఖాలకు పాల్పడి హెచ్ఐవీ బారిన పడుతున్న విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే క్షయ అనేది గాలి ద్వారా వ్యాపిస్తుందని, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి వెంటనే సోకుతుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే క్షయబారిన పడిన వారు మాస్క్ ధరించాలని, పౌష్టికాహారం తీసుకోవాలనే విషయాన్ని తెలియ జేయాలన్నారు. అలాగే స్పర్శలేని పొడలు, వేళ్లు మొద్దుబారిపోవడం లాంటివి కుష్టు వ్యాధి లక్షణాలని వాటిని గుర్తిస్తే వెంటనే స్థానిక ఆసుపత్రిని సందర్శించాలని ప్రజలకు తెలపాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శాంతికుమార్, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సుబ్బారెడ్డి, ఏపీహెచ్ఈఓ, టీబీ, హెచ్ఐవీ సిబ్బంది పాల్గొన్నారు.

రామ్‌దేవ్ బాబాకు స్థలం కేటాయింపును తక్షణమే రద్దు చేయాలి

● ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

రాయచోటిటౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర ఊటీగా రాష్ట్రంలో గుర్తింపు పొందిన పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌లో రామ్‌దేవ్ బాబాకు స్థలం కేటాయింపును తక్షణమే రద్దు చేయాలని, ప్రకృతి సంపదలను కార్పొరేట్ సంస్థల చేతిలో పెడితే చూస్తూ ఊరుకోమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా వివాదాస్పదంగా నిలిచిన రామ్‌దేవ్ బాబా సంస్థలకు భూమి కేటాయింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హార్సిలీ హిల్స్‌ను స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలతో సంప్రదించి ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. హార్సిలీహిల్స్‌లో గతంలో వైసీపీ ప్రభుత్వం యాత్ర సినిమా డైరెక్టర్‌కు భూకేటాయింపు చేస్తే వ్యతిరేకించిన ఆనాటి కూటమి నాయకులు నేడు పతంజలి కార్పొరేట్ సంస్థకు అప్పగించడాన్ని ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు.

ఆరు నెలలుగా కోమాలోనే..

● రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు మృతి


మృతి చెందిన శ్రీనాథ్‌రెడ్డి (ఫైల్)

ములకలచెరువు, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆరు నెలలు కోమాలోనే ఉన్న రైతు చివరకు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం యర్రబల్లికి చెందిన శ్రీనాథరెడ్డి(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈక్రమంలో ఆరు నెలల క్రితం పని నిమిత్తం ద్విచక్రవాహనంలో ములకలచెరువుకు వచ్చాడు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ములకలచెరువు మార్కెట్ యార్డు ఎదురుగా ఇతని ద్విచక్రవాహనాన్ని మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో కోమాలోకి వెళ్లాడు. అనంతపురం లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో వైద్యం చేయించారు. అయితే శ్రీనాథరెడ్డి కోమాలో నుంచి బయటకు రాకపోవడంతో డాక్టర్లు చేసేది లేక ఇటీవల ఇంటికి పంపించేశారు. పరిస్థితి విషమించి గురువారం రాత్రి శ్రీనాథరెడ్డి మృతి చెందాడు.

కీచక ఉపాధ్యాయుడు సస్పెన్షన్

జమ్మలమడుగు, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పెద్దముడియంమండలం జంగాలపల్లె ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు మస్తాన్‌ను సస్పెండ్ చేసినట్లు డీఈవో షంషుద్దీన్ తెలిపారు. విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎంఈవో చంద్రశేఖర్‌రావు గ్రామంలో విచారించారన్నారు. అక్కడ విద్యార్థినుల తల్లిదండ్రులు, ఇతరులు తెలిపిన వివరాల మేరకు సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా జిల్లాలో ఇలాంటి ప్రవర్తన కలిగిన ఉపాధ్యాయులు ఉంటే ఫిర్యాదు చేస్తే వెంటనే వారిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, జంగాలపల్లిలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హిందీ ఉపాధ్యాయుడిపై సంబంధిత అధికారులు పోక్సో కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జమ్మలమడుగులోని కన్నెలూరు విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈవో చంద్రశేఖర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు సుబహాన్, తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్‌టీ సెంటర్‌తో వైద్యసేవలు విస్తృతం

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఏఆర్‌టీ సెంటర్, ఐసీటీసీ కేంద్రాల ద్వారా రోగులకు వైద్యసేవలు విస్తృతం చేస్తున్నామని జిల్లా ఎయిడ్స్ నివారణ విభాగం అధికారి పి.భాస్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏఆర్‌టీ, ఐసీటీసీ సెంటర్లను వైద్య బృందం తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో మదనపల్లె ఏఆర్‌టీ సెంటర్ చిత్తూరు పరిధిలోకి వచ్చేదని, ఇప్పటి నుంచి జిల్లా పరిధిలోకి వస్తుందన్నారు. ఇక్కడ హెచ్ఐవీ బాధితులకు అందుతున్న మందులు, వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఐవీ పరీక్షల కిట్లు, కండోమ్‌లు, బాధితులకు అందుబాటులో వుండే సౌకర్యాలను పరిశీలించారు. కొరత వున్న కిట్ల నివేదికను ఉన్నతాధికారులకు పంపి, త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం అకౌంటెంట్ అఫ్రోజ్, ప్రోగ్రాం అధికారి అబ్దుల్ సాదిక్, స్థానిక ఐసీటీసీ సిబ్బంది జయకుమార్, పుల్లయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనుల్లో అక్రమాలు

● ఒక ఈఈకి ఊరట.. మరో ఈఈకి రెండు ఇంక్రిమెంట్లు కోత

కలికిరి / పులివెందుల, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పులివెందుల పట్టణంలో 2014 లో వేసిన సీసీ రోడ్ల పనుల్లో జరిగిన అక్రమాల్లో ఇద్దరు కడప పీహెచ్ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్లను బాధ్యులుగా నిర్ధారిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. ఈ పనుల్లో జరిగిన అక్రమాలకు సంబంధించి అభియోగాలపై ఉన్నత సాయి ఇంజినీర్లతో విచారణ జరిపించారు. ఇందులో నిర్ధారణ అయిన వాటికి సంబంధించి అప్పటి కడప పీహెచ్ ఈఈ ఆర్.నగేష్ బాబును బాధ్యుడిని చేసూ రెండు ఇంక్రిమెంట్లు కోత విధించింది. ఇవే పనుల్లో మరో ఈఈ టి.మోహన్‌పై ఏడు అభియోగాలు నమోదు కాగా అందులో నాలుగు అంశాల్లో ఆయనను బాధ్యుడిని చేసింది. అయితే తీవ్రమైన అనారోగ్యంతో తిరుపతిలో చికిత్స పొందుతున్న తాను విచారణకు హాజరు కాలేకపోయినట్లు మోహన్ ప్రభుత్వానికి విన్నవించారు. దీనిపైన మరో మారు విచారించి నివేదిక ఇవ్వాల్సిందిగా చీఫ్ ఇంజినీరును ప్రభుత్వం ఆదేశించింది. దరిమిలా తాజాగా మోహన్ తీవ్ర అనారోగ్యంతో చెన్నై ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నందున ఆయనపై చర్యలను ఉపసంహరించాలని చీఫ్ ఇంజినీరు ప్రభుత్వానికి సిఫారసు చేశారు. వీటన్నింటినీ పరిశీలించిన ప్రభుత్వం అభియోగాల నుంచి మోహన్‌కు పూర్తి విముక్తి కలిగించింది. ఈ మేరకు రెండు వేర్వేరు ఉత్తర్వులను మున్సిపల్ వ్యవహారాలు, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ శుక్రవారం జారీ చేశారు.

పటిష్టస్థితిలో కడప.. వెనుకంజలో నెల్లూరు జట్టు


ప్రణీల్‌రెడ్డి , సుదర్శన్, జయంత్‌కృష్ణ

కడప స్పోర్ట్స్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ఏసీఏ అండర్-19 మెన్ మల్టీడే క్రికెట్ మ్యాచ్‌లలో పటిష్ట స్థితిలో కడప జట్టు ఉండగా, నెల్లూరు జట్టు వెనుకంజలో ఉంది. ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప కర్నూలు జట్ల మధ్య సాగుతున్న మ్యాచ్‌లో శుక్రవారం ఓవర్‌నైట్ స్కోర్ 401 పరుగులతో తిరిగి బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 175.4 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 765 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. అంతకు ముందు కడప జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆటలో 3 వికెట్లు మాత్రమే కోల్పోయి 401 పరుగుల పటిష్ట స్థితిలో వున్న సంగతి తెలిసిందే. కాగా మొదటిరోజు ఆటలో 201 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ప్రణీల్‌రెడ్డి రెండవ రోజు బ్యాటింగ్‌కు దిగి 353 పరుగులు చేయడం విశేషం. అలాగే 114 పరుగులు చేయడంతో జట్టు భారీ స్కోర్ సాధించింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు ఆట ముగిసే సమయానికి 7 ఓవర్లలో 1 వికెట్ కోల్పోయి 14 పరుగులు చేసింది. దీంతో కర్నూలు జట్టు మరో 751 పరుగుల లోటుతో ఎదురీదుతుంది.

కేఓఆర్ఎం క్రికెట్ మైదానంలో నెల్లూరు-అనంతపురం జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో తొలుత నెల్లూరు జట్టు బ్యాటింగ్‌కు దిగి మొదటి ఇన్నింగ్స్‌లో 50 ఓవర్లలో 212 పరుగులకే ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన అనంతపురం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 1 వికెట్ మాత్రమే కోల్పోయి 194 పరుగులు చేసింది. తిరిగి రెండవరోజైన శుక్రవారం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొత్తంగా 77 ఓవర్లలో 524 పరుగులకు ఆలౌట్ అయింది. ఇందులో జయంత్‌కృష్ణ 221 పరుగులు, వీరారెడ్డి 157 పరుగులు చేశారు. దీంతో అనంతపురం జట్టుకు 312 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్‌కు దిగిన నెల్లూరు జట్టు రెండవరోజు ఆట ముగిసే సమయానికి 40 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. మరో 158 పరుగుల వెనుకంజలో ఎదురీదుతోంది.

బీటెక్ ఫైనల్ సెమిస్టర్ ఫలితాలు విడుదల


ఫలితాలను విడుదల చేస్తున్న వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు

కడప ఎడ్యుకేషన్,జూన్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు వైఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఫైనల్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వైవీయూ వీసీ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు విడుదల చేశారు. శుక్రవారం తన చాంబర్‌లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.పద్మ, ప్రొద్దుటూరు వైఎస్సార్ వైవీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి.జయరామిరెడ్డితో కలిసి ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ బీటెక్‌లోని ఆరు బ్రాంచ్‌లకు కలిపి 236 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 234 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇద్దరు మాత్రమే ఫెయిల్ అయ్యారని తెలిపారు. 99.30 శాతం ఉత్తీర్ణత లభించిందని వివరించారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్, సీఎస్‌సీ బ్రాంచ్, ట్రిపుల్‌ఈ బ్రాంచ్, ఎంఈ బ్రాంచ్, ఎంఎంటి బ్రాంచ్‌లలో వందశాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ఈసీఈ విభాగంలో 95.70శాతం మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణతో పాటు త్వరితగతిన సమాధాన పత్రాల మూల్యాంకనం చేసి ఫలితాలు విడుదల ప్రక్రియ పూర్తి చేసిన పరీక్షల విభాగాన్ని వీసీ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు.

అత్యున్నత లక్ష్యాలకు

అద్భుత వేదిక కడప ఆర్ట్స్ కళాశాల


విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్

కడప ఎడ్యుకేషన్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): అత్యున్నత లక్ష్యాలను చేరుకోవడానికి విద్యార్థులకు అద్భుత వేదిక కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్ కళాశాల) అని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (ఏపీ పీజీ సెట్ 2025) ఫలితాల్లో ఎం.కామ్ సబ్జెక్ట్‌లో రాష్ట్రవ్యాప్త మొదటి ర్యాంకును సాధించిన కళాశాల విద్యార్థి ఎం.చిన్నయ వెంకటసాయికి నగదు బహుమతి అందించి సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆర్ట్స్ కళాశాలలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. కంప్యూటర్ ల్యాబ్, ఎన్‌సీసీ, స్పోర్ట్స్, విశాలమైన ఆటస్థలం, అతిపెద్ద లైబ్రరీ, అత్యున్నత అర్హతలు గల అధ్యాపకులు ఉన్నారన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ కృష్ణవేణి, శివరాం, రెడ్డిబాష, రాధిక, విద్యార్థులు పాల్గొన్నారు.

RAYACHOTY MUNICIPALITY

'ap eprocurement Tender Notice'

Rc.No. 1624/2020/E1 Dt: 27.06.2025

Sl.No.	Name of the Grant	No. of Works
1.	15th Finance Commission Grant for the year 2022-23 (2nd Installment) (Un-tied) & 2023-24 (1st Installment) (Un-tied)	25
2.	General Funds for the year 2024-25	13

Contact : Municipal Assistant Engineer, Rayachoty Municipality.

Further details can be seen **www.apeprocurement.gov.in**

Bid document download start date & time 27/06/2025@10.00 AM

Bid document download end date & time 11/07/2025 @ 4.00 PM

Bid submission closing date & time 11/07/2025 @ 4.30 PM

COMMISSIONER

RAYACHOTY MUNICIPALITY

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003

చిత్తూరు - 9985411584, 9985403122

మదనపల్లి - 9985417476, 9848161191

కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032

పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045

పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

వెంటనే కావలెను

లేసర్ మెషిన్ ఆపరేటర్, ఎంబ్రాయిడరీ మెషిన్ ఆపరేటర్, ఇన్వెంటరీ మేనేజర్, డేటా ఎంట్రీ, అర్హత : 10th Pass ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం లేదు. పూర్తిస్థాయి ఉద్యోగం. మరిన్ని వివరాలకు సంప్ర. Darshan Dresses, Cell : 9505751243 / 9440250863.

AJT - X

CHANGE OF NAME

I, MANDIREDDY BHANUPRIYA, W/o MANDIREDDY MOHANA REDDY (Old Name), R/o D.No: 5-5-414, Sanjay Gandhi Nagar, Opp: Medical College, Tirupati Urban -517501, Tirupati Dist. Ap. have changed my name to KOTAKONDA BHANUPRIYA D/o KOTAKONDA VENKATARAMANA.

AJT - 1383

WANTED

Wanted Full time Primary (Hin, Eng & Mat) and Part time Higher (IIT Maths) and tutors (Maths). Akshara High School, Nawabpet, TPT, Cell : 9490027704

AJT - 1384

PLOTS FOR SALE

ఎర్రచందనం మొక్కలతో సహా ఫైనల్ అప్రూవ్ కలిగిన ప్లాట్లు IIT తిరుపతి దగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్, ఫోన్ : 95027 74175, 79959 92114

AJT -1382

WANTED

మీరు 10th క్లాస్ పాస్‌అయి ఉన్నారా! అయితే LIC బీమాసఖీ (జీతం+ కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell: 90599 19948

AJT -1379

PLOTS FOR SALE

తిరుపతి రేణిగుంట ఇంటర్నేషనల్ Airport తుడా ఫైనల్ అప్రూవ్, సిగ్నేచర్ గార్డెన్స్ ఎదురుగా, ఎలక్ట్రానిక్స్ సిటీ ప్రక్కన, సెమి కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును. నేరుగా సంప్ర: 80967 83848

AJT -1358

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA- 237865

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతర త్రా చెల్లించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఐకమత్యంతో హక్కులు సాధించుకుందాం

● మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు



సమ్మెలో ఐక్యత చాటుతున్న కాంట్రాక్టు కార్మికులు

మదనపల్లె, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఐకమత్యంగా ఉంటూ హక్కులు సాధించుకుందామని మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టు జేఏసీ నేతలు పిలుపు నిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న సమ్మె శుక్రవారానికి 24వ రోజుకు చేరుకుంది. వారంతా ఐక్యతను చాటుతూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. డిమాండ్ల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు శాంతియుత సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. విధులు బహిష్కరించి సమ్మెలోకి దిగాలని రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు. కార్మిక నేతలు ఎంఎస్ కన్నయ్య, నీళ్ల బాలకృష్ణ, మహేష్, లైటింగ్ కుమార్, మ.ముల్ రెహ్మాన్, నాగరాజు, ఆజాద్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చెత్తను డంపింగ్ యార్డుల్లోనే వేయాలి : డీఎల్‌పీఓ



పులికల్లు డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ

పెద్దతిప్పసముద్రం జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుల్లో వేసి చెత్తనుంచి సంపదను సృష్టించేందుకు గ్రామాల్లో కృషి చేయాలని డివిజినల్ పంచాయతీ అధికారి నాగరాజు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం పులికల్లు డంపింగ్‌యార్డును ఎంపీడీఓ అబ్దుల్ కలాం ఆజాద్, ఈఓఆర్డీ మోహన్‌ప్రతాప్‌తో కలిసి ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సేకరించిన తడి, పొడిచెత్తను డంపింగ్ యార్డులకు తరలించి వేరు చేసి చెత్త నుంచి సంపదను సృష్టించేందుకు సహకారం అందించి పంచాయతీలకు లాభదాయకం చేకూర్చు కోవాలన్నారు. ప్రతి ఇంటి నుంచీ చెత్తను సేకరించుకోవాలన్నారు. చెత్తను వీధుల్లో పడవేయకుండా సిబ్బందికే అందించాలని కార్యదర్శులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అడపాదడపా వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాణి(పులికల్లు), మనోహర్(కందుకూరు), శివప్రసాద్, శ్రీనివాసరెడ్డి(రంగసముద్రం) తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌కు తీరిన నీటి సమస్య



నూతన బోరుకు పుష్కలంగా వస్తున్న నీరు

పెద్దతిప్పసముద్రం జూన్ 27 (ఆంధ్రజ్యోతి): స్థానిక మోడల్ స్కూల్లో తాగునీటి సమస్యను పరిష్కరించారు. పదేళ్లగా పాత మోటర్‌తో విద్యార్థులు, ఉపాధ్యాయులు మంచినీటి కోసం తీవ్రఇబ్బందులు ఎదుర్కొనేవారు అధికారులకు విన్నవిస్తే తాత్కాలికంగా సమస్యను పరిష్కరించేవారు. మోడల్ స్కూల్ మంచినీటి సమస్యను ప్రస్తుత అధికారులకు వివరించగా మండల గ్రాంట్ మంజూరు చేసి బోరు మోటర్‌కు నూతన మోటర్ అమర్చడంతో దీర్ఘకాలికంగా ఉన్న నీటి సమస్యకు తెరపడింది. మాజీ జడ్పీటీసీ గూటం ఈశ్వరప్ప, మల్లెల సర్పంచ్ శ్రీకంఠరెడ్డి, పోతు పేట సర్పంచ్ కళావతి, చిన్నపరెడ్డి, బూర్లపల్లె సుధాకర్‌రెడ్డి, బోర్ మెకానిక్ చంద్ర, స్కూల్ అటెండర్ శివరాము పాల్గొన్నారు.

గొర్రెల పట్ల అప్రమత్తంగా ఉండాలి



గొర్రెకు మందు వేస్తున్న ఇన్‌చార్జ్ ఉపసంచాలకులు నీరజ

కురబలకోట, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకలకు రోగాలు సోకకుండా పెంపకం దారులు అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్థక శాఖ ఇన్‌చార్జ్ ఉప సంచాలకులు నీరజ, ఏడీ శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కనసానివారిపల్లె, బ్రాహ్మణొడ్డుపల్లె, చేనేతనగర్, నార్లపల్లె తదితర గ్రామాల్లో పెంపకం దారులకు నట్టలనివారణపై ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకం దారులు తప్పనిసరిగా నట్టలనివారణ మందును తాగించాలన్నారు. దీని వలన నులిపురుగులు చనిపోయి గొర్రెలు, మేకలు బాగా పెరుగుతాయన్నారు. అనంతరం గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులను తాపించారు. కనసానివారిపల్లెలో రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది ధరణి, నిర్మల, కార్తికేయ, రెడ్డిశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుతో రోగాలు దూరం

కలకడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తాగించడం ద్వారా పలు రకాల రోగాలు రావని రాయచోటి డివిజన్ ఉపసంచాలకులు మాలకొండయ్య అన్నారు. గోపాలపురం, దేవులపల్లె గ్రామాల్లో శుక్రవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును తాపించారు. కాపరులు జాగ్రత్తలు పాటించి రక్షించుకోవాలని కోరారు. క్రిష్ణయ్య, తేజకల్యాణ్, మోహన్‌బాబు, పవన్ పాల్గొన్నారు.

పాడి రైతు సంక్షేమమే ధ్యేయం



పాడి రైతుల సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ అనిల్‌కుమార్

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నామని సంగం డెయిరీ సీఈఓ పర్వతనేని అనిల్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వలసపల్లె వద్ద పాడి రైతులతో సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ తమ డెయిరీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు ఉచితంగా పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేస్తున్నామన్నారు. సబ్సిడీతో పశుదాన, మినరల్ మిక్చర్ పంపిణీ చేస్తున్నామన్నారు. రీజనల్ మేనేజర్ వైపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పశుపోషణలో మెళకువలను పాటించాలని, ఖర్చులు తగ్గించుకుంటూ ఆవుల పాలుదిగుబడి పెంచుకోవాలన్నారు. సంగం డెయిరీ జోనల్ మేనేజర్ కె.ఆనందకుమార్, మేనేజర్ శ్రీనాథ్, పాడి రైతులు పాల్గొన్నారు.

టీడీపీ సంస్థాగత ఎన్నికలపై చర్చ



సమావేశమైన టీడీపీ నేతలు

మదనపల్లె, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం టీడీపీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియపై సమన్వయం కోసం తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబును ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మెన్ గురుమూర్తి కలిసి చర్చించారు. టీడీపీ నేతలు సురేష్ రాజు, మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసులు నాయుడు, కుడుం శ్రీనివాసులు, పార్లమెంట్ జనరల్ సెక్రటరీ దొరస్వామినాయుడు, తెలుగు యువత నేతలు నాదెండ్ల అరుణ్, మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు చెర.. అధికారులకు ఎర !

సాగునీటి వనరుల దురాక్రమణలు ● బోర్లువేసి మరీ గుప్పిట్లో పెట్టుకున్న కబ్జాదారులు

● చూసీచూడనట్లు రెవెన్యూ.. ఏమీ తెలియనట్లు ఇరిగేషన్ సిబ్బంది

గట్టు చెరువు నడిభాగంలో సాగుచేసిన టమోటా పంట



బి.కొత్తకోట, జూన్27(ఆంధ్రజ్యోతి): గ్రామాలకు ప్రధాన సాగునీటి వనరులు, భూగర్భ జలాల వృద్ధికి మూలాలైన చెరువుల అభివృద్ధి, సంరక్షణ బాధ్యత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులది. వీరు చెరువులకు హద్దులను గుర్తించి దురాక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఇందు కోసం చుట్టూ ట్రెంచ్‌ను తవ్వాల్సివుంది. కబ్జాదారుల కన్నుపడకుండా, మట్టి మాఫియా కబంధ హస్తాల్లోకి చేరకుండా జాగ్రత్త పడాలి. ఇష్టారా జ్యంగా చెరువులను ధ్వంసం చేయకుండా కాపు కాయాల్సివుంది. ప్రభుత్వం నుంచి నిధులు సమ కూర్చుకుని చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాల్సి వుంది. అయితే బి.కొత్తకోట మండలంలో ఇవేమీ కనిపించడం లేదు. ప్రధాన రహదారి పక్కనే బహిరంగంగా చెరువుల్లోకి చొరబడి కావాల్సినంత ఆక్ర మిం చుకుని పంటలు పెట్టుకుం టున్నా... ఎక్స్‌కవేటర్లతో చెరువు లను ఛిద్రం చేసి బిల్డర్లకు, వెంచర్లకు మట్టి తర లించేస్తున్నా... చెరువులోనే లే అవుట్‌లు వేసినా... ఏకంగా బోర్లు వేసుకున్నా అధికారుల్లో చలనం లేదు. చూసీచూడనట్లు, తమకేమీ తెలియదన్న ట్లు వ్యవహరించడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలోని ఇరిగేషన్, పంచాయతీరాజ్ చెరువులూ ఎంతోకొంత ఆక్రమణలకు గురయ్యాయి. చెరువు సరిహద్దుల్లో సొంతభూమి కలిగిన వారు తమభూమి జతకు చెరువులో కొంతభాగాన్ని ఆక్రమించుకుని కలిపేసుకున్నారు. దర్జాగా దున్నుకుంటూ సాగు చేసుకుంటున్నారు. అందులోనూ ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు, మదనపల్లె రహదారి పక్కనే వున్న గుమ్మసముద్రంచెరువు, గట్టు పెద్దచెరువు, పత్రవారిపల్లి పాపినేనిచెరువు, బయప్పగారిపల్లి ఓబులనాయునిచెరువు, మొగసాలమర్రి ఎగువచెరువుల్లోనే దర్జాగా కబ్జాలు జరగడం విస్మయం కలిగిస్తోంది. ఈ తతంగం అంతా రెవెన్యూ, ఇరిగే షన్ అధికారులకు సైతం తెలిసిందే. ప్రలోభాలకు లోబడి ఆక్రమణదారులకు అండగా వున్నారనే ఆరోపణలు విన్పిస్తున్నాయి.

దర్జాగా కబ్జాచేసి...

నగరపంచాయతీ పరిధి బెంగళూరు రోడ్డులో ఓ లేఅవుట్ కోసం పక్కనే వున్న చెరువులను ఆక్రమించారని ఫిర్యాదులు వెల్లువెత్తాయి, మదనపల్లె రోడ్డులో వున్న పెద్దచెరువు మట్టిమాఫియా ధాటికి ధ్వంసమై కళతప్పింది. గుమ్మసముద్రం, గట్టు, పత్రవారిపల్లి, బయప్పగారిపల్లి, మొగసాలమర్రి చెరువుల్లో పదుల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని గుప్పిట్లో పెట్టుకున్నారు. అంతటితో ఆగకుండా చెరువుల్లోనే బోర్లుకూడా వేసేశారు. చెరువులోనే స్థంబాలు నాటి విద్యుత్ కనెక్షన్‌లు కూడా ఇచ్చారు. ఇదంతా బహిరంగ రహస్యమే. ఇలా అయితే చెరువుల రక్షణ బాధ్యత ఎవరిది.

ఫిర్యాదులొస్తే తొలగిస్తాం

కొత్తగా వచ్చాము కాబట్టి పూర్తి వివరాలు తెలియవు. మండలంలోని ఇరిగేషన్ చెరువుల్లో ఆక్రమణలపై ఫిర్యాదులొస్తే విచారణ చేస్తాం. కబ్జాలు నిజమైతే కబ్జాదారులను ఖాళీచేయిస్తాం. ట్రెంచుల ఏర్పాటు, చెరువుల అభివృద్ధికి నిధులు కావాలి

బావాజాన్, తహసీల్దార్ బి.కొత్తకోట

రెవెన్యూ అధికారులు తమకు తోచినప్పుడు వెళ్లి కబ్జాదారులను కలబెట్టి తమపని చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. చెరువుల సంరక్షణపై శ్రద్ధ చూపి తగుచర్యలు తీసుకోవాల్సిన అధికారులే లోపాయికారీ పనులు చేస్తే ఇలాగే వుంటుంది.





బయప్పగారిపల్లె ఓబినాయునిచెరువులో ఆక్రమణలు - గుమ్మసముద్రం చెరువులో వేసిన బోరు

కలెక్టర్‌కు సమస్యలు విన్నవిద్దాం



సెలవు కోరుతూ ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న సెక్రటరీలు

మదనపల్లె టౌన్/ రామసముద్రం/ నిమ్మనపల్లి/ పెద్దతిప్పసముద్రం/ కురబలకోట/తంబళ్లపల్లె/ పెద్దమండ్యం/ పీలేరు రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఉద్యోగ రిత్యా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌ను కలిసేందుకు సిద్ధమయ్యారు. కార్యదర్శుల రాష్ట్ర సమాఖ్య సూచనలతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు సామూహిక సెలవులో వెళుతున్నట్లు పంచాయతీ కార్యదర్శుల సంఘం నేతలు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక సెలవులను కోరుతూ వినతి పత్రాలను సమర్పించాలని ఇచ్చిన పిలుపుపై కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీఓలను కలిసి ఉద్యోగ రీత్యా ఎదుర్కొంటున్న సమస్యలపై నేడు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించనున్నట్లు తెలిపారు. కార్యదర్శుల పని భారాన్ని తగ్గించాలని వారు కోరనున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆయా మండలాల్లో సామూహిక సెలవు మంజూరు చేయాలని ఎంపీడీఓలకు వినతులు సమర్పించారు. ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, ఈఓపీఆర్డీ అబ్దుల్ షకూర్‌ను కలసి సామూహిక సెలవు చీటి అందజేశారు. కార్యదర్శులు పవన్, షర్ఫుద్దీన్, పద్మా, గిరిధర్ నాయక్, రవి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

● రామసముద్రం మండల సచివాలయ సెక్రటరీలు సెలవు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీఓ భానుప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు.

● నిమ్మనపల్లి మండల కార్యదర్శులు సామూహిక సెలవు కోరుతూ ఎంపీడీఓ పరమేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందిచారు. కార్యదర్శులు మారెప్ప, వెంకటరమణ, గౌతమి, గాయత్రి, రాజేష్, సరస్వతి, మమత, తస్లీమ్ తదితరులు పాల్గొన్నారు.

● పెద్దతిప్పసముద్రం మండల కార్యదర్శులు సామూహిక సెలవు మంజూరు చేయాలని ఎంపీడీఓను కోరారు. కార్యదర్శులు మనోహర్, శివప్రసాద్, విష్ణు, నాగరాణి, సురేష్‌రెడ్డి, విద్యావతి, సురేఖ, ప్రమీల, శ్వేత, శ్రీనివాస రెడ్డి, నాగవాణిశ్రీ, రిహానా, సమర సింహారెడ్డి, జితేంద్ర పాల్గొన్నారు.

● కురబలకోట మండల కార్యదర్శులు ఎంపీడీఓ గంగయ్యకు వినతి అందజేశారు. కార్యదర్శులు ఉదయ్‌కుమార్, నరసింహ, రఘు పాల్గొన్నారు.

● తంబళ్లపల్లె మండల కార్యదర్శులు సామూహిక సెలవు మంజూరు చేయాలని ఎంపీడీఓ థామస్ రాజాకు వినతి పత్రం అందచేశారు.

● పెద్దమండ్యం మండల కార్యదర్శులకు శనివారం సెలవు మంజూరు చేయాలని కార్యదర్శులు మూకుమ్మడిగా ఎంపీడీఓ శ్రీధర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యదర్శులు సుబ్రమణ్యం, జగన్, శైలజ, జనార్ధన, ఖదర్‌బాష, ప్రసన్న, సద్దాం, సోముశేఖర్ తెలిపారు.

● పీలేరు మండల కార్యదర్శులు సామూహిక సెలవుపై వెళుతున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్‌కు వినతి పత్రం అందజేశారు. హరిప్రసాద్ నాయుడు, సిగ్మతుల్లా, అయ్యప్ప, సుబ్రమణ్యం రెడ్డి, ఫరూక్, జ్ఞానశేఖర్, భూపతి, గుణశేఖర్, నాగభూషణం, సంయుక్త, వసంత పాల్గొన్నారు.

వేడుకగా విరూపాక్షమ్మ జాతర



చాందినీ బండిపై అమ్మవారి ఊరేగింపు

కలకడ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): బాటవారిపల్లె పంచాయతీ గరుడప్పగారిపల్లె గ్రామదేవత విరూపాక్షమ్మ జాతరను గ్రామస్థులు వేడుకగా చేసుకున్నారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు విద్యుద్దీపాలతో అలంకరించిన చాందినీ బండ్లలో అమ్మవారు దర్శనమిచ్చారు. బళ్లారి డ్రమ్స్, బాణసంచా పేల్చుతూ అమ్మవారిని ఊరేగించారు. మహిళలు బోనాలు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు.

తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసులు



పీలేరు రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా అబ్బారపు శ్రీనివాసులును నియమించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి తనపై నమ్మకంతో మూడో సారి తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా నియమించారని చెప్పారు.

పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా కంచి సూరి



పీలేరు రూరల్, జూన్ 27 (ఆంధ్రజ్యోతి): పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా దళవాయి సురేష్‌కుమార్ రెడ్డి అలియాస్ కంచి సూరిని నియమించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సూరిని మూడోసారి పట్టణ అధ్యక్షుడిగా నియమించారు. ఆయన విలేకరులతో ఎమ్మెల్యే తనపై నమ్మకంతా మూడో సారి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా నియమించడం అభినందనీయమన్నారు. పలువురు పార్టీ నేతలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

మలేరియా నివారణ మన చేతుల్లోనే

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మలేరియా జ్వరాల నివారణ మన చేతుల్లోనే వుంటుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహ్మద్ రఫీ పేర్కొన్నారు. శుక్రవారం కోళ్లబైలు పంచాయతీ బాబుకాలని, పట్టణంలోని దొంతివీధి, ఇందిరానగర్‌లో ఆరోగ్య పరిరక్షణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రజలకు ఐదు రకాల జ్వరాలతో ఇబ్బందులు వస్తాయని వాటిని నివారించేందుకు ప్రజలే ప్రాథమిక సూత్రాలు పాటించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని, చెత్తదిబ్బలను ఊరికి దూరంగా వేయాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. పందులను ఊరికి ఐదు కిలోమీటర్ల దూరంలో వుంచాలన్నారు. కాల్వల్లో చెత్త వేయకుండా మురుగునీరు ప్రవహించేలా చూడాలన్నారు. దోమల నివారణకు చేపట్టాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సల్మాన్‌ఖాన్, ఖలీలుల్లాఖాన్,అనూష, లావణ్య, గంగయ్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

వంక ఆక్రమణలను తొలగించండి

గుర్రంకొండ, జూన్ 27(ఆంధ్రజ్యోతి): వంక పోరంబోకు స్థలం ఆక్రమణలను తొలగించాలని తరిగొండ గ్రామస్థులు శుక్రవారం తహసీల్దార్ లక్ష్మీప్రసన్నకు ఫిర్యాదు చేశారు. తరిగొండ సర్వే నెంబరు 772లో వంక పోరంబోకు స్థలం ఉంది. ఈ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని నిర్మాణాలు చేయడంతో వంక స్థలం పూర్తిగా ఆక్రమణలకు గురైందని ఫిర్యాదు తెలిపారు. దీంతో వర్షం వస్తే నీరు ఇళ్లలోకి చేరుతోందని తెలిపారు. వంక ఆక్రమణలను తొలగించి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు వెంకటరమణ, రవి, అప్పల్ల, విజయ్, రాజారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రమణ, ఓబులేషు, భాస్కర్, నాగరాజు, శ్రీరాములు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ భూములను పరిరక్షించాలి

రామసముద్రం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎస్సీ, ఎస్టీల భూములకు ధృవీకరణ పత్రాలు, పాసు పుస్తకాలు మంజూరు చేసి దళితుల భూములు పరిరక్షించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎరుకుల సంఘ అధ్యక్షుడు రామకృష్ణ, మాలమహానాడు నేతలు శుక్రవారం రామసముద్రం మండల తహసీల్దార్ మహ్మద్ అజారుద్దీన్‌ను కోరారు. వారు మాట్లాడుతూ మండలంలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి వెంటనే మానిటరింగ్ సమావేశం ఏర్పాటు చేయాలని తహసీల్దారును కోరారు. కార్యక్రమంలో పలమనేరు డివిజనల్ మాల మహానాడు అధ్యక్షుడు శేషాద్రి, మండల మాలమహానాడు గౌరవ అధ్యక్షులు నారాయణస్వామి, ఈశ్వరప్ప, క్రిష్ణప్ప, సోమశేఖర్, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.


నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి : ఎమ్మెల్యే



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. శుక్రవారం స్థానిక విజయభారతిహైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో చదువుకున్న శుభాంసుశుక్లా వ్యోమగామిగా భారతదేశం తరపున అంతరిక్ష పరిశోధన కేంద్రంలోకి అడుగు పెట్టారన్నారు. నేటి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బీజేపీ నేత చల్లపల్లె నరసింహారెడ్డి, పాఠశాల కరెస్పాండెంట్ ఎన్.సేతు, ప్రిన్సిపాల్ నిశ్చిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'విలేజ్ సర్వేయర్లపై పనిభారం తగదు'



సబ్‌కలెక్టరేట్ డీఏఓ నిర్మలాదేవికి వినతి పత్రం ఇస్తున్న విలేజ్ సర్వేయర్లు

మదనపల్లె టౌన్/కురబలకోట, జూన్ 27(ఆంధ్రజ్యోతి): విలేజ్ సర్వేయర్లపై పనిభారం ఎక్కువ అవుతోందని విలేజ్ సర్వేయర్ల అసోసియేషన్ సభ్యులు డీఏఓకు వినతి పత్రం అందజేశారు. సబ్‌కలెక్టరేట్ డీఏఓ నిర్మలదేవిని కలసిన విలేజ్ సర్వేయర్లు మాట్లాడుతూ ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి బదిలీలు, రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలన్నారు. జనాభా ప్రాతిపదికన కాకుండా గ్రామ విస్తీర్ణం మేరకు హేతుబద్ధీకరణ చేయాలన్నారు. విలేజ్ సర్వేయర్లకు పదోన్నతులు కల్పించి బదిలీ చేయాలన్నారు. ఇలా మొత్తం 10 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఏఓకు అందజేశారు. కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్ల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

● కురబలకోట మండలంలో గ్రామ స్థాయి విలేజ్ సర్వేయర్లకు బదిలీల్లో న్యాయం చేయాలని కోరుతూ తహసీల్దార్ ధనంజయులు, ఎంపీడీఓ గంగయ్య, మండల సర్వేయర్ భువనేశ్వరికి వినతి పత్రం అందజేశారు.

విద్యాసంస్థల్లో ఫిర్యాదుల పెట్టెలను ఉంచాలి

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులపై ఫిర్యాదు చేసేందుకు ఫిర్యాదుల పెట్టెను అందుబాటులో వుంచాలని డీఎస్పీ మహేంద్ర సూచించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యంతో మాట్లాడుతూ విద్యాసంస్థల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. కళాశాలల్లో ర్యాగింగ్ నిషేధించాలని, ఈవ్ టీచింగ్ తదితర అంశాలపై సమస్య వచ్చినా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

మదనపల్లె ఏడీఏగా రమేశ్



శివశంకర్ నుంచి ఏడీఏగా బాధ్యతలు తీసుకుంటున్న రమేశ్

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): మదనపల్లె డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏగా రమేశ్ బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం స్థానిక ఏడీఏ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఏడీఏ శివ శంకర్ నుంచి ఆయన బాధ్యతలు చేపట్టారు. తాను పుత్తూరు నుంచి బదిలీపై మదనపల్లె వచ్చానన్నారు. ఖరీఫ్‌లో రైతులకు వేరుశనగ సాగుపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. డివిజన్‌లోని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు ఆశయాలు నెరవేరుస్తాం

మదనపల్లె, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలను నెరవేరుస్తామని జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి అన్నారు. వడ్డిపల్లెలో శుక్రవారం ఆయన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేశారు.

శ్మశాన వాటిక స్థలం కోసం వినతి

పెద్దమండ్యం, జూన్ 27(ఆంధ్రజ్యోతి): రెడ్డివారి పల్లి దళితవాడ సమీపంలో శ్మశానన వాటికకు స్థలం కేటాయించాలని దళితవాడ వాసులు శుక్రవారం తహసీల్దార్ తేజశ్వికి వినతి పత్రం అందజేశారు. దశాబ్దాలుగా శ్మశానన వాటిక లేక ఇక్కట్లు పడుతున్నట్లు తెలిపారు. చెత్త దిబ్బలు, గొర్రెల మందలకు కూడా ప్రభుత్వం స్థలం కేటాయించాలన్నారు. రామచంద్రా, శివాంజనేయులు, శ్రీనివాసులు, రామలక్ష్మణ, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 198 మంది ఎంపిక

మదనపల్లె టౌన్, జూన్ 27(ఆంధ్రజ్యోతి): ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 198 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శుక్రవారం స్థానిక విశ్వహిత డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు 400 మంది అభ్యర్థులు హాజరు కాగా వీరిలో ప్రతిభ చూపిన వారిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులు, కళాశాల యజమాన్యం పాల్గొన్నారు.